# సాధారణ సర్వ సభ్య సమావేశపు నోటీసు

విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకుగాను **ది.13-12-2017 బుధవారం ఉదయం గం.10.30 ని.లకు** విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున సభ్యులందరు హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము, విజయవాడ, తేది: 01-12-2017.

సెక్రటరీ, విజయవాడ నగరపాలక సంస్థ.

## ఎజెండా

1/209- ది.15-09-2017న శుక్రవారంనాడు జరిగిన సాధారణ సర్వ సభ్య సమావేశపు తీర్మానములను ధృవపర్చుట గురించి.

2/210 - విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని 122వ సెక్షన్ ననుసరించి వార్డు మెంబర్లు మరియు కో-ఆప్షన్ మెంబర్లచే వేయబడిన ప్రశ్నలు.

3/211- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన అనేక స్థలములలో కొన్ని భవనములు శిధిలావస్థలో వున్నవి. సదరు ఆస్థులపై ఏ విధమైన ఆదాయము రాక, నిరూపయోగముగా ఉండి, స్థలములలో కొంత మేర ఆక్రమణలు జరుగు అవకాశము ఉన్నది. ప్రస్తుతము, నగరపాలక సంస్థ ఆర్థిక వనరులను పెంపొందించుకొను అవసరము ఉన్నందున, ఈ క్రింద తెలియజేయబడిన నాలుగు స్థలములందు పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ (PPP) Mode ద్వారా మరియు బిల్ట్ ఆపరేట్ ట్రాన్స్‌ఫర్ (BOT) సిస్టమ్ ననుసరించి అభివృద్ధి పరచుకొనుటకు అనుమతి కోరటమైనది.

| Sl. No. | Location | Existing Land Position | Total Extent of site in Sq. Yds. | Total exten Value as per Registration Department Rs. |
|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 |
| 1 | Labbipet, Brundavan Colony, Vijayawada, Ward No.11, Block No.23, NTS No.1242. | Municipal Quarters Building. But, it is in dilapidated condition. | 1880 @ Rs. 44,000 per Sq. yd. | 8,27,20,000 |
| 2 | Hanumanpet, Vijayawada, Ward No.8, Block No.32, NTS No.972/1. | Jandhyala Dakshinamurthy School. It is in dilapidated condition and school also shifted to another area. | 2300.19 @ Rs.38,500 per Sq. yd. | 8,85,57,315 |
| 3 | Vijayawada Municipal Corporation Guest House, Ward No.10, Block No.10, NTS No.329. | Old Guest House building existing in the middle of the Vijayawada city. | 3712 @ Rs.60,500 per Sq. yd | 22,45,76,000 |
| 4 | Kabela, Ward No.13, Block No.1, NTS No.6/1 | Vacant Site | 4453 @ Rs.22,000 per Sq. yd. | 9,79,66,000 |

పైన చూపబడిన వరుస నెం.1, 2 మరియు 4 ప్రదేశములలో Residential / Commercial Apartments నిర్మాణము చేపట్టుటకు మరియు వరుస నెం.3లో తెలియజేయబడిన మున్సిపల్ గెస్ట్ హౌస్ ప్రాంతములో Three Star Hotel నిర్మించిన యెడల సదరు ఏరియాలలో ఆహ్లాదమును పెంపొందించి నగరపాలక సంస్థకు ఆదాయ వనరులను సమకూర్చుకొనవచ్చును.

కావున, ప్రభుత్వము G.O.Ms.No.160 MA & UD Department, dt.06-04-2006 ప్రకారము పైన తెలిపిన నాలుగు ప్రదేశములలో PPP Mode and BOT System ద్వారా భవనములు నిర్మించుటకు సదరు ప్రాజెక్టును సూపర్‌వైజింగ్, మోనిటరింగ్, బిడ్ ప్రాసెస్, మేనేజ్‌మెంట్ ఆఫ్ EOI (Expression of Interest), ప్లాన్స్, ఫైనాన్స్, ప్రాజెక్ట్ మెయింటెనెన్స్ కొరకు ఈ క్రింద తెలియజేయబడిన అధికారులతో కమీటిని ఏర్పాటు చేయుటకు అనుమతి కోరటమైనది.

| | |
|---|---|
| 1) Commissioner, VMC. | Chairman |
| 2) The Chief Engineer, VMC. | Member |
| 3) The Chief City Planner, VMC. | Member |
| 4) Examiner of Accounts, VMC. | Member |
| 5) Estate Officer, VMC. | Convener & Member |
| 6) Representative of the Consultancy Organization (to be appointed). | Member |

మరియు PPP Mode పద్ధతిని అనుసరించి నిర్మాణ ప్రాజెక్టును పరిశీలించుటకుగాను, టెక్నికల్ కన్సల్టెంట్‌ను నియమించుకొనవలయును. సదరు కన్సల్టెంట్ ఈ దిగువ తెలిపిన ప్రాజెక్టు వర్క్సు పూర్తిగా పరిశీలించి కన్సల్టెన్సీ సంస్థ ప్రతి కట్టడమునకు విడివిడిగా అవసరమైయున్న ప్రాధమిక పత్రములు (సర్టిఫికేట్స్) తయారు చేసి, కమీటి నందు సమీక్ష చేసిన తదుపరి యింకనూ తయారు చేయవలసిన డాక్యుమెంట్లను, తీసుకొనవలసిన చర్యలను నిర్ణయించి కమీషనరు, విజయవాడ నగరపాలక సంస్థ వారికి అందజేయవలెను.

పైన తెలిపిన ప్రాజెక్టు ద్వారా కట్టడములు PPP Mode మరియు BOT System ద్వారా, ప్రాజెక్టును చేపట్టుటకు అనుసరించవలసిన విధి విధానములను పైన తెలియజేయబడిన కమిటీ సభ్యులతో మరియు టెక్నికల్ కన్సల్టెంట్‌తో చర్చించి, తగు చర్యలు తీసుకోవటానికి కమీషనరు, విజయవాడ నగరపాలక సంస్థ వారికి ఆథరైజేషన్ యివ్వవలసినదిగా అనుమతి కొరకు కౌన్సిలు వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవటమైనది.

(Rc.N5-121423/2017)

(కౌన్సిల్ వారి తీర్మానము నెం.154, తేది: 09-08-2017 మరియు తీర్మానము నెం.161, తేది: 15-09-2017 లందు వాయిదా వేయడమైనది)

4/212- దరఖాస్తుదారు అయిన శ్రీమతి గొట్టేటి తిసునాంజేశ్వరి, భర్త: శ్రీరామ కోటేశ్వరరావు తమ దరఖాస్తులో పటమటలోని ఆర్.ఆర్.గార్డెన్స్‌లో సర్వే నెం.163/3ఎ, డోరు నెం.59A-21/7-14/1 లోని మొత్తము 325.15 చ.మీ. లేక 388.88 చ.గజముల స్థలమును ఇండస్ట్రియల్ వినియోగము నుండి నివాస ఉపయోగమునకు భూమి వినియోగ మార్పిడి చేయవలసినదిగా కోరియున్నారు.

ఇందుపై తెలియజేయునది సదరు స్థలము మొత్తము 325.15 చ.మీ. లేక 388.88 చ.గ. సర్వే నెం.163/3A, డోరు నెం.59A-21/7-14/1, ఆర్.ఆర్.గార్డెన్స్, పటమటలో వున్నది. సదరు స్థలమునకు పడమర వైపున గల రోడ్డు వెడల్పు 32'-6" అయి వున్నది. సదరు రోడ్డు మాస్టరు ప్లాను ప్రకారం ZDP రోడ్డుగా వున్నది. టౌన్ సర్వేయరు గారి రిమార్కుల ప్రకారం సదరు స్థలం సర్వే నెం.163/3Aలో భాగము అయి మొత్తము స్థలం 325.15 చ.మీ. లేక 388.88 చ.గ. ప్రైవేటు స్థలముగా సర్వే రికార్డుల యందు

వున్నదనియు మరియు సదరు స్థలము నందు ఏ విధమైన ప్రభుత్వ భూమి ఆక్రమణ లేదనియు మరియు అర్జీదారు ప్లానులో చూపిన కొలతలు ప్రకారం భూమిపై కొలతలు సరిపోయినవని తెలియజేసియున్నారు.

జోనల్ డెవలప్‌మెంట్ ప్లాను (ZDP) ప్రకారం సదరు స్థలం ఇండస్ట్రియల్ ఉపయోగముగా మార్క్ చేయబడినది మరియు సదరు స్థలమునకు పడమర వైపున గల రోడ్డు వెడల్పు 32'-6" అయి వున్నది. సదరు రోడ్డు స్థలమునకు దారి కలిగి వున్నది. సదరు ఏరియా నివాస భవనాల నిర్మాణములో అభివృద్ధి చెంది వున్నది. గతములో ఇండస్ట్రియల్ ఏరియాగా ఉపయోగించబడి వున్నది. సదరు స్థలము నివాసయోగ్యంగా చేయు అవకాశం వున్నది.

ది.23-04-2016 గల ప్రభుత్వం వారి ఉత్తర్వులు నెం.95 MA&UD Dept., వారు భూ వినియోగ మార్పిడి చేయు అధికారం ఎగ్జిక్యూటివ్ కమిటీ, ఎ.పి. సి.ఆర్.డి.ఏ వారికి బదలాయించి యున్నారు.

సదరు స్థలం మాస్టరు ప్లాను ప్రకారం ఇండస్ట్రియల్ ప్రాంతముగా ఉన్నదనియు, దానిని రెసిడెన్షియల్‌గా మార్పు చేయుటకు గవర్నమెంటు మెమో నెం.31738/H1/2011-4, ది.13-7-2012 ప్రకారం మాస్టరు ప్లాను అమలులోకి వచ్చిన 10 సంవత్సరముల లోపు భూ సేకరణ చేయలేకపోయిన ఎడల తదుపరి చివర దశగా సదరు భూమిని రెసిడెన్షియల్ ప్రాంతముగా మార్పు చేయుటకు సిఫార్సు చేయవలసియున్నది.

కావున, పటమట సర్వే నెం.163A లోని మొత్తం 325.15 చ.మీ. లేక 388.88 చ.గ స్థలం దరఖాస్తుదారు కోరిన విధంగా ఇండస్ట్రియల్ వినియోగము నుండి నివాస ఉపయోగమునకు భూమి వినియోగ మార్పిడి చేయుటకు కమీషనరు, సి.ఆర్.డి.ఏ వారికి గౌరవ కౌన్సిల్ వారి తీర్మానమును పంపుటకు కౌన్సిల్ వారి నిర్ణయం కోరుచూ ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.G1-116445/2017)

5/213 - కనకదుర్గమ్మ ఫ్లై ఓవర్ నిర్మాణముతోపాటు కనకదుర్గమ్మ వారధి వరకు జాతీయ రహదారిని విస్తరించుట మరియు బ్రిడ్జి నిర్మాణ అభివృద్ధి పనుల పర్యవేక్షణలో భాగంగా రాజీవ్ గాంధీ పార్కుకు ప్రక్కన గల 132/33 K.V. సబ్-స్టేషన్ తరలింపు మరియు అదనముగా 50 MVA కెపాసిటీ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుచేయు నిమిత్తము రాజీవ్ గాంధీ పార్కు నందు 4573.47 చ.మీ. స్థలమును కేటాయించవలసినదిగా సూపరింటెండింగ్ ఇంజనీరు ఓ.యం.సి. సర్కిల్, గుణదల, విజయవాడ వారు వారి లేఖ నెం.SE / OMC / VJA / DE / ADE / AE-3 / F-76J / D, No.629/16 ద్వారా కోరియున్నారు.

అందుపై గౌరవ కౌన్సిల్ వారు కనకదుర్గమ్మ ఫ్లై ఓవర్ మరియు జాతీయ రహదారి విస్తరణలో భాగంగా ఎ.పి. ట్రాన్స్-కో వారికి ఇవ్వవలసిన స్థలమునకు రాజీవ్ గాంధీ పార్కులోని ప్రస్తుతము ఉన్న 132/33 K.V. సబ్ స్టేషన్‌కు ప్రక్కన 4573.47 చ.మీ. స్థలము ఎ.పి. ట్రాన్స్‌కో వారికి సదరు స్థలము ఖరీదు చెల్లించు పద్ధతిపై మరియు ప్రభుత్వము వారి ఆమోదమునకు లోబడి కేటాయించుటకు కౌన్సిల్ తీర్మానము నెం.110/110, ది.04-04-2016 ద్వారా తీర్మానించియున్నారు.

సదరు అంశముపై ప్రదాన కార్యదర్శి పురపరిపాలనా మరియు పట్టణ అభివృద్ధి శాఖ వారికి విజయవాడ నగరపాలక సంస్థ కమీషనర్ గారిచే సదరు ప్రతిపాదనకు రాజీవ్ గాంధి పార్కుకు ప్రాంతములో అవసరమైన కట్టడము కొరకు ఎ.పి.ట్రాన్స్‌కో వారు కోరిన 4573.47 చ.మీ. స్థలమునకుగాను 2308.00 చ.మీ. స్థలమును ఖరీదు చెల్లించు పద్ధతిపై కేటాయించుటకు అనుమతి కోరుతూ వ్రాయబడిన లేఖ నెం.డి.ఓ.ఆర్.సి.జి1-118242/16, ది.09-06-2017.

తదుపరి పై అంశముపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు జారీ చేయబడిన జి.ఓ. ఎం.ఎస్. నెం.332, ది.11-09-2017 నందు ఈ క్రింది విధముగా తెలియజేసియున్నారు.

సదరు అంశము ప్రభుత్వము వారిచే పూర్తి పరిశీలన చేయబడి స్థల కేటాయింపు విషయముపై ఎ.పి. ట్రాన్స్కో వారికి 2308.00 చ.మీ. స్థలమును (ఎకర 0.57 సెంట్లు) కమీషనర్ విజయవాడ నగరపాలక సంస్థ వారికి రాజీవ్ గాంధీ పార్కు ప్రాంతములో ఉచితముగా (ఎటువంటి చెల్లింపు లేకుండా) కేటాయింపునకు ఆమోదము చేయుచూ అందుపై తదుపరి చర్యలు తీసుకొనవలసినదిగా మరియు పై ఎ.పి. ట్రాన్స్కో వారికి ముందస్తుగా సదరు స్థలమును స్వాధీనపరచుటకు కమీషనరు, విజయవాడ నగరపాలక సంస్థ వారికి ఉత్తర్వులు జారీ చేసియున్నారు.

కావున, ఎ.పి. ట్రాన్స్ కో వారికి జి.ఓ.ఎం.ఎస్. నెం.332, ది.11-09-2017 ప్రకారము 2308.00 చ.మీ. స్థలమును (ఎకర 0.57 సెంట్లు) రాజీవ్ గాంధీ పార్కు ప్రాంతములో ఉచితముగా (ఎటువంటి చెల్లింపు లేకుండా) కేటాయింపు కొరకు గౌరవ కౌన్సిల్ వారి నిర్ణయము కొరకు వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.జి1-107690/2017)

6/214- హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని 98వ సెక్షను ననుసరించి, విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ తీర్మానము నెం.356, తేది: 25-11-2016 ద్వారా ఈ క్రింది పేర్కొన్న 11 ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయటమైనది.

1) ఆర్థిక, ఆడిట్ ప్రత్యేక కమిటి
2) సమగ్ర నగరాభివృద్ధి ప్రత్యేక కమిటి
3) మంచినీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పారుదల ప్రత్యేక కమిటి
4) విద్య, సాంస్కృతిక వ్యవహారాల ప్రత్యేక కమిటి
5) పారిశుద్ధ్య, ఆరోగ్య ప్రత్యేక కమిటి
6) క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటి
7) మురికివాడల అభివృద్ధి ప్రత్యేక కమిటి
8) రోడ్లు, డ్రైయిన్లు, వంతెనలు, ఫ్లై ఓవర్లు, భవనాల ప్రత్యేక కమిటి
9) లైటింగ్, పార్కుల ప్రత్యేక కమిటి
10) మహిళాభ్యుదయ ప్రత్యేక కమిటి
11) ప్రజా ఫిర్యాదుల ప్రత్యేక కమిటి

HMC చట్టములో నిర్దేశించిన 98వ సెక్షనులోని సబ్-సెక్షను (4) ప్రకారము పై ప్రత్యేక కమిటీలలోని సభ్యులను ది.05-12-2016న ఒకరిని ఛైర్మన్‌గాను మరియొకరిని డిప్యూటీ ఛైర్మన్‌గాను ఎన్నుకొనుట జరిగినది. దరిమిలా అప్పటి నుండి ప్రత్యేక కమిటీలు కొనసాగుచున్నవి. ప్రత్యేక కమిటీల యొక్క కాల పరిమితి ఒక సంవత్సర కాలము మాత్రమే నిర్దేశించబడినది. కనుక సదరు ప్రస్తుత ప్రత్యేక కమిటీల కాల పరిమితి ది.04-12-2017తో ముగియుచున్నది. కనుక, క్రొత్తగా మరలా స్పెషల్ కమిటీలను ఏర్పాటు చేయవలసియున్నది. కావున పైన తెల్పిన ప్రత్యేక కమిటీలను ది.05-12-2017 నుండి మరొక సంవత్సర కాలముపాటు పునరుద్దరించు విషయముపై తగు నిర్ణయము తీసుకొనవలసినదిగా కోరుతూ వచ్చిన ఆఫీసు వారి సూచన చదవటమైనది.
(ఆర్.సి.ఎమ్1-152735/2015)

7/215 - విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో వున్న విద్యాధరపురం ఆరోగ్య కేంద్రం మరియు కృష్ణలంక ఆరోగ్య కేంద్రాలలో ప్రజలకు దంత వైద్య చికిత్స సౌకర్యము అందించుటకుగాను ఇద్దరు దంత వైద్య అర్హత కలిగిన (BDS / MDS) మరియు అనుభవము కలిగిన డాక్టర్ల నియామకం అవసరమై వున్నది. కావున, ఇద్దరు డెంటల్ సర్జన్‌లను ఔట్ సోర్సింగ్ కాంట్రాక్టు పద్దతిపై నెలకు రూ.18,000/-లు హానరోరియం చెల్లించుటకుగాను ది.27-08-2017న ఈనాడు దినపత్రిక నందు దంత వైద్యుల అవసరము నిమిత్తమై ఇచ్చినటువంటి పేపరు ప్రకటన అనుసరించి ఎంపిక కాబడిన దంత వైద్యులలో మెరిట్ ప్రాతిపదికపై ఇద్దరు దంత వైద్యులను ఎంపిక చేసుకొని పై తెలిపిన రెండు ఆరోగ్య కేంద్రాలలో నియమించుటకుగాను కౌన్సిల్ వారి ఆమోదము కోరుచూ ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.F1-108726/2017).

**<u>శ్రీ జలీల్ ఖాన్, విజయవాడ పశ్చిమ నియోజక వర్గం ఎమ్.ఎల్.ఏ గారి ప్రతిపాదన:</u>**

8/216 - 28వ డివిజన్‌లోని 300, 450 చ.గ. ల కాలనీ క్రిస్టియన్ మైనారిటీలు ఎక్కువ సంఖ్యలో నివసిస్తున్నందున వారు ప్రార్ధనలు చేసుకొనుటకు పలు ఇబ్బందులకు గురవుతూ దూర ప్రాంతాలకు వెళ్ళవలసివస్తుందని స్థానిక క్రిష్టియన్ మైనారిటీలు సమస్యను నా దృష్టికి తీసుకురావటం జరిగింది. కాలనీ నందు అందుబాటులో ఉన్న 200 గజముల కామన్ స్థలంలో ఉన్న ఖాళీ స్థలాన్ని క్రిష్టియన్ మైనార్టీల ప్రార్ధనా మందిరం నిర్మాణానికి కేటాయించినట్లయితే వారికి ఉపయోగకరంగా ఉంటుందని తెలియజేస్తున్నాను.

కావున, 28వ డివిజన్‌లోని 300, 450 చ.గ.ల కాలనీ నందు అందుబాటులో ఉన్న 200 గజముల కామన్ స్థలంలో ఉన్న ఖాళీ స్థలాన్ని క్రిష్టియన్ మైనారిటీల ప్రార్ధనా మందిరం కొరకు కేటాయించవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

**<u>శ్రీ యేదుపాటి రామయ్య, 28వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:</u>**

9/217 - 28వ డివిజన్‌లోని 300, 450 చ. గజముల కాలనీ నందు క్రిష్టియన్ మైనార్టీలు ఎక్కువ మంది నివసిస్తున్నారు. కొత్తగా ఏర్పడిన కాలనీలోకి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన క్రిష్టియన్స్‌కు ప్రార్ధనా మందిరము కావలెనని ఇక్కడ ప్రజలు అడిగినారు. కావున స్థానిక శాసన సభ్యులు: శ్రీ జలీల్‌ఖాన్ గారు, శాసన మండలి సభ్యులు: శ్రీ బుద్దా వెంకన్న గారి దృష్టికి తీసుకొని వెళ్ళినారు. వారి అనుమతితో మన విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ వారి కామన్ స్థలంలో ఒక 200 గజాలు ప్రార్ధనా మందిరమునకు అనుమతి కావలెనని ప్రతిపాదిస్తున్నాను.

**<u>శ్రీ చందన సురేష్, 24వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:</u>**

10/218 - విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో వివిధ ఆస్థులను రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి పధకాలు చేపట్టుటకు ప్రైవేట్ కార్పోరేట్ సంస్థలకు అప్పగించుటకు G.O.లను జారీ చేస్తూ స్వాధీనపరచుకోవడం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము. నగర ప్రజల బహుళ ప్రయోజనకరమైన అవసరాల కొరకు ఆ స్థలాలు, ఆస్తులు ఉపయోగపడు విధముగా నగరపాలక సంస్థకు మాత్రమే ఆ ఆస్థులన్నీ చెందుటకు పూర్తి అధికారాలుండాలని కోరుచూ ప్రతిపాదించడమైనది.

11/219 - 24వ డివిజన్ యందు గల ఆనంద్ భవన్ రోడ్డును ఫీడర్ రోడ్డునకు కలిసే విధంగా రోడ్డును ఏర్పాటు చేయవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి షేక్ బీజాన్‌బీ, 36వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

12/220 - పించేపేట ఫోర్‌మెన్ బంగ్లా బ్రిడ్జి క్రింద గోతులమయంగా మారి నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. నిత్యం వందలాది మంది ప్రయాణంచేసే ఈ రోడ్డు దుస్థితిపై ఆందోళనలు జరుగుతున్నాయి. కావున, ఈ రోడ్డును యుద్ధప్రాతిపదికన సి.సి.రోడ్డు వేస్తూ, సైడు వాల్‌ని నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి చోడిశెట్టి సుజాత, 17వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

13/221- 17వ డివిజనులో అమెరికన్ హాస్పటల్ ఏరియాలో ఉన్న గొర్రెల దాలప్పన్న వీధిలో అమెరికన్ హాస్పటల్ వంతెన నుండి బందరు రోడ్డు సర్కిల్ వరకూ ఒక వైపు అనగా (స్వగృహ ఫుడ్స్) వైపు రోడ్డు ఎక్స్‌టెన్షన్ చేసి వంతెన నిర్మాణాన్ని చేపట్టవలసినదిగా స్థానిక కార్పోరేటరుగా కోరుచున్నాను.

బందరు రోడ్డు మీద విపరీతమైన ట్రాఫిక్ దృష్ట్యా 17వ డివిజనులో అమెరికన్ హాస్పటల్ వారికి అదేవిధంగా కృష్ణలంక హై వేని కలుపుతూ ఇప్పుడు ఉన్న వంతెన కాకుండా ఇంకొక వంతెన నిర్మాణం చేపట్టవలసినదిగా ప్రజలకు ఉపయోగకరముగా ఉంటుందని స్థానిక కార్పోరేటరుగా ప్రతిపాదన చేస్తున్నాను.

**శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, 14వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన**:-

14/222- ప్రపంచంలో నివసించే ప్రజలు అధిక భాగం వారి యొక్క జీవనోపాధి కొరకు పల్లెల నుంచి పట్టణాలకు వలసలు వచ్చి జీవించటం వలన రోజు రోజుకు పట్టణాలలోని జనాభా విపరీతంగా పెరిగిపోయినందున చనిపోయినటువంటి మనుషులను వారి వారి మతాచారాల ప్రకారము సాంప్రదాయాల ప్రకారము దహనము చేయుట గాని, మట్టి చేయుట గాని చేస్తున్నందున పెరిగిన జనాభాకి అనుగుణంగా స్మశానవాటికలకు విజయవాడ నగరములో స్థలాల కొరత ఉన్నందున అన్ని మతాల వారు ఉన్న స్మశానవాటికల్లో చనిపోయిన వారికి గుర్తింపుగా ఎలాంటి సమాధులు నిర్మించరాదని ప్రతిపాదించటమైనది.

**శ్రీ ఎమ్‌డి. ఫాతుల్లా, కో-ఆప్టెడ్ మెంబరు గారి ప్రతిపాదన:**

15/223 - ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు భారతదేశ మొట్ట మొదటి విద్యా శాఖ మంత్రి "మౌలానా అబుల్ కలామ్ అజాద్" గారి జ్ఞాపకార్థం రైల్వే వెస్ట్ బుకింగ్ సెంటర్‌లో 'మినార్' (స్థూపం) ఏర్పాటు చేయుటకు అనుమతి ఇవ్వవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ గుండారపు హరిబాబు, 26వ వార్డు మెంబర్ మరియు టి.డి.పి. ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదన:**

16/224- భవానీపురం హౌసింగ్ బోర్డు కాలనీలోని 350, 450 Sq.Ft. ఫ్లాట్‌లకు "జనాబ్ జలీల్ ఖాన్" గారి పేరు పెట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

17/225- రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులకు 10వ వేతన సవరణ కమీషన్ సిఫార్సుల ప్రకారం వేతన సవరణ జరిపిన సందర్భంగా చెల్లించవలసిన వేతన సవరణ అరియర్స్ కూడా చెల్లించుటకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తగిన ఉత్తర్వులు విడుదల చేయాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి గుర్రం కనకదుర్గ, 30వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

18/226 - అంబేద్కర్ నగర్ నుండి వచ్చు షుమారు 2500 మంది ప్రజలకు స్విమ్మింగ్ పూల్ వెనుక వైపున గల మున్సిపల్ గోడ అడ్డుగా ఉన్నది. ఆ గోడను తొలగించి ప్రజలకు రోడ్డు సదుపాయం కల్పించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ కావటి దామోదర రావు, 15వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

19/227- 15వ డివిజన్ నందు గల సిద్దెం కృష్ణారెడ్డి కమ్యూనిటీ హాలును బహుళ అంతస్తుల కళ్యాణ మండపముగా నిర్మించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీ యేదుపాటి రామయ్య, 28వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

20/228 - భవానీపురం, 28వ డివిజన్ పరిధిలోని క్రాంబ్వే రోడ్డులో ఊర్మిళా నగర్ వెళ్ళే మార్గంలో మన నగరపాలక సంస్థ వారి స్థలము కలదు. కొంత స్థలంలో డ్రైనేజినకు సంబంధించిన సంపు కలదు. కొంత ప్రాంతాన్ని వాణిజ్య కూడలిగా ఏర్పడిన ఆ ప్రాంతములో నగరపాలక సంస్థ వారిచే షాపులు నిర్మించాలని లేదా స్థలంను షాపులకు కేటాయిస్తే వారి స్వంత నగదుతో నిర్మించుకొని గుడ్‌విల్ పద్ధతిన అయినా షాపులు నిర్మించుకోవడానికి అవకాశం ఇవ్వాలని కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

21/229- 28వ డివిజన్ పరిధిలోని HB కాలనీలోని HIG Duplex ప్రాంతంలో మన నగరపాలక సంస్థ కళ్యాణ మండపం కలదు. మండపమునకు గ్రౌండ్ ఫ్లోర్ మాత్రమే వున్నది. అక్కడ ప్రజలకు తక్కువ అద్దెతో, సౌకర్యవంతంగా వుండి పేదలకు ఉపయోగపడుతున్న కళ్యాణ మండపమునకు పై ఫ్లోర్ నిర్మాణం చేయాలని ఆ ప్రాంత ప్రజల తరపున కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ ఆత్కూరి రవి కుమార్, 45వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

22/230 - మధురానగర్ పప్పుల మిల్లు దగ్గర గల రైల్వే గేటు వద్ద సుమారు పది మంది రోడ్డును ఆక్రమించి సుమారు 25 సంవత్సరాల నుండి అక్కడ నివాసం ఉంటున్నారు. వారికి JnNURM పథకములో ఇళ్ళు కేటాయించి రైల్వే గేటు వద్ద ట్రాఫిక్ కంట్రోలు చేస్తూ రోడ్డు వైడనింగ్ చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

23/231- మధురానగర్ రైల్వే స్టేషన్ వద్ద గల గద్దె వెంకట్రామయ్య పార్కు నందు ప్రజా ఉపయోగార్ధము N.T.R. సుజల స్రవంతి పథకము క్రింద మా నిధులతో వాటర్ ప్లాంటు ఏర్పాటు చేయుటకు ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ జాస్తి సాంబశివ రావు, 8వ వార్డు మెంబర్ మరియు క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ ఛైర్‌మన్ గారు ఈ క్రింది ప్రతిపాదనను ది.29-11-17న జరిగిన క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, తీర్మానము నెం.53ను "ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించినారు"**

24/232- 8వ డివిజన్ టీచర్స్ కాలనీ పార్కు యందు గ్రంధాలయ భవనమును నిర్మించుకొనియున్నారు. సదరు గ్రంధాలయ భవనమునకు నిర్మాణము నిమిత్తము శ్రీ వేమూరి సుందర రామయ్య గారు రూ.6,00,000/-లు విరాళము ఇచ్చియున్నారు. అందు నిమిత్తమై వారి గౌరవార్ధము సదరు కాలనీవాసులు గ్రంధాలయ భవనమునకు శ్రీ వేమూరి సుందర రామయ్య గారి పేరు పెట్టవలసినదిగా టీచర్స్ కాలనీ వెల్‌ఫేర్ అసోసియేషన్ వారు తీర్మానించినారు. కావున, శ్రీ వేమూరి సుందర రామయ్య గారి పేరు పెట్టుటకు తీర్మానించవలసినదిగా కోరుచున్నాను (టీచర్స్ కాలనీ వెల్‌ఫేర్ అసోసియేషన్ వారి అర్జీ

మరియు అసోసియేషన్ సభ్యుల సంతకములతో కూడిన వినతి పత్రము యిందుతో జతపర్చడమైనది).

**శ్రీమతి టిప్పరమల్లి జమలపూర్ణమ్మ, 35వ వార్డు మెంబర్ గారు ఈ క్రింది ప్రతిపాదనను ది.29-11-17న జరిగిన క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, తీర్మానము నెం.54ను "ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించినారు"**

25/233- 35వ డివిజన్‌లో జోడు బొమ్మలు సెంటర్ దగ్గర వున్న వి.యం.సి. వారి ముక్కా వెంకట రమణ మరియు హైమావతి కళ్యాణ మండపం ప్రక్క వీధికి పేరు పెట్టుటకు స్థానికంగా వున్న ప్రజలు కోరుచున్నారు. ఆ వీధికి ఇప్పటి వరకు ఎటువంటి పేరు లేదు. కావున, ఆ వీధికి కమిటీ సభ్యులందరూ మీటింగ్ వేసుకొని వీధి ప్రజలందరి యొక్క అభిప్రాయము తీసుకొని మా వీధికి "బాబు జగజ్జీవన్‌రామ్ వీధి" గా నామకరణం చేయాలని నిర్ణయించడమైనది.

(ఆ వీధి నివాసులు మరియు వారి సంతకములతో కూడిన లేఖ యిందుతో జతపర్చడమైనది).

**శ్రీమతి నాగోతి నాగమణి, 31వవార్డు మెంబర్ గారు ఈ క్రింది ప్రతిపాదనను ది.29-11-17న జరిగిన క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, తీర్మానము నెం.55ను "ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించినారు"**

26/234- 31వ డివిజన్ కె.యల్. రావు నగర్ 5వ లైనులో కమ్యూనిటి హాలు కలదు. సదరు కమ్యూనిటీ హాలుకు ఏ పేరు పెట్టలేదు.

కావున, పై విషయమును పరిశీలించి సదరు కమ్యూనిటీ హాల్‌కు "నాగోతి పైడిబాబు కమ్యూనిటీ హాలు" గా పేరు పెట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ కావటి దామోదర రావు, 15వ వార్డు మెంబర్ గారు ఈ క్రింది ప్రతిపాదనను ది.29-11-17న జరిగిన క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, తీర్మానము నెం.56ను "ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించినారు"**

27/235 - 15వ డివిజన్ నందు ఉప్పలపాటి రామచంద్ర రావు భవన్ మరియు వంగవీటి మోహన రంగా ప్రసూతి వైద్యశాల నందు గల ఖాళీ స్థలము నందు దాతల విరాళములతో -

1. జాతిపిత మహాత్మా గాంధీ గారి విగ్రహము
2. డా. బి.ఆర్. అంబేద్కర్ గారి విగ్రహము.
3. A.P.J. అబ్దుల్ కలామ్ గారి విగ్రహము.
4. మదర్ థెరిస్సా గారి విగ్రహములు, ఏర్పాటు చేయుటకు అనుమతిని మంజూరు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ యేదుపాటి రామయ్య, 28వ వార్డు మెంబర్ గారు ఈ క్రింది ప్రతిపాదనను ది.29-11-17న జరిగిన క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, తీర్మానము నెం.57ను "ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించినారు"**

28/236 - 28వ డివిజన్‌లో గల దర్గా ఫ్లాట్స్‌లో 76-1-9 నుండి 76-1-16 ఒక వైపు లైను, 76-1-17 నుండి 76-1-24 వరకు ఒక వైపు లైనులో గల రోడ్డునకు స్థానిక ప్రజల కోరిక మేరకు యేదుపాటి వారి వీధిగా నామకరణం చేయుటకు అంగీకరించడమైనది. కావున, పైన పేర్కొన్న డోర్ నెంబర్లు గల వీధికి యేదుపాటి వారి వీధిగా పేరు పెట్టాలని ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ యేదుపాటి రామయ్య, 28వ వార్డు మెంబర్ గారు ఈ క్రింది ప్రతిపాదనను ది.29-11-17న జరిగిన క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, తీర్మానము నెం.58ను "ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించినారు"**

29/237- 28వ డివిజన్ పరిధిలో ఎ.పి. హౌసింగ్ బోర్డు కాలనీ, శ్రీ కృష్ణ మందిరం రోడ్డులో విజయవాడ నగరపాలక సంస్థ వారి ద్వారా నిర్మించబడిన వి.యం.సి. కళ్యాణ మండపమునకు విజయవాడను అభివృద్ధి పథములో నడిపిస్తున్న గౌరవ నగర ప్రథమ పౌరుడు **శ్రీ కోనేరు శ్రీధర్ నగరపాలక సంస్థ కళ్యాణ మండపము** గా నామకరణము చేయవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీ యేదుపాటి రామయ్య, 28వ వార్డు మెంబర్ గారు ఈ క్రింది ప్రతిపాదనను ది.29-11-17న జరిగిన క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, తీర్మానము నెం.60ను "ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించినారు"**

30/238- 28వ డివిజను పరిధిలోని ఎ.పి.హౌసింగు బోర్డు వారి ద్వారా నిర్మించిన 300, 450 Sft కాలనీకి స్థానిక ప్రజల కోరిక మేరకు సదరు కాలనీకి "జనాబ్ జలీల్‌ఖాన్ 300, 450 Sft కాలని" గా నామకరణం చేయవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీమతి ఎరుబోతు శ్రావణి, 52వ వార్డు మెంబర్ గారు ఈ క్రింది ప్రతిపాదనను ది.29-11-17న జరిగిన క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, తీర్మానము నెం.61ను "ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించినారు"**

31/239 - 52వ డివిజనులోని నందమూరినగర్ ప్రాంతములో గల భారతమాత మందిరం రోడ్డుకు స్థానికుల కోరిక మేరకు గత 10 సం.లుగా వరదలు మరియు పలు ఆపద సమయములందు ఆ ప్రాంత ప్రజలకు సహాయపడుచూ వారికి సేవా కార్యక్రమములు చేసియున్నారు. వారు గత కొద్దికాలం క్రితం స్వర్గస్థులైనారు. కావున, స్థానికుల కోరిక మేరకు "గుండపు చలపతిరావు వీధి" గా పేరు పెట్టవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీమతి ఎరుబోతు శ్రావణి, 52వ వార్డు మెంబర్ గారు ఈ క్రింది ప్రతిపాదనను ది.29-11-17న జరిగిన క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, తీర్మానము నెం.62ను "ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించినారు"**

32/240- 52వ డివిజనులోని సుబ్బరాజు నగర్ ప్రక్కన వున్న ప్రాంతంలో సుమారుగా 600 కుటుంబముల వారు నివాసం ఉంటున్నారు. ఆ యొక్క ప్రాంతం మొత్తానికి "అమరావతి కాలని" గా పేరు పెట్టవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీమతి ఎరుబోతు శ్రావణి, 52వ వార్డు మెంబర్ గారు ఈ క్రింది ప్రతిపాదనను ది.29-11-17న జరిగిన క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, తీర్మానము నెం.63ను "ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించినారు"**

33/241- 52వ డివిజనులోని ఇందిరానాయక్‌నగర్ అయ్యప్పస్వామి గుడి వెనుక రోడ్డునకు "మాస్టర్ C.V.V యోగాశ్రమం వీధి" గా అక్కడి ప్రజల కోరిక మేరకు మరియు స్థానికంగా అక్కడ నిర్మానుష్యంగా వున్న టైములో ఆశ్రమం వారు స్థిరపడి రోడ్లు, కరంటు, ఇళ్ళు ఏర్పడి ఇప్పుడు ఒక వీధిగా ఏర్పడినది. కావున, స్థానికంగా వున్న ప్రజలు ఆ వీధికి "మాస్టర్ C.V.V యోగాశ్రమం వీధి" గా పేరు పెట్టవలసినదిగా కోరుచున్నాను.

**శ్రీమతి ఎరుబోతు శ్రావణి, 52వ వార్డు మెంబర్ గారు ఈ క్రింది ప్రతిపాదనను ది.29-11-17న జరిగిన క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, తీర్మానము నెం.64ను "ఆమోదించుచూ కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించినారు"**

34/242- 52వ డివిజనులోని ఇందిరానాయక్ నగర్ అయ్యప్పస్వామి గుడి అడ్డ రోడ్డుకు అక్కడి ప్రజలు అందరూ కూడా స్థానికంగా నివాసం వుంటున్న రామచంద్రరావు గారి పేరును వీధి పేరుగా పెట్టవలసినదిగా స్థానిక ప్రజలు కోరుచున్నారు. కావున, ఆ సందుకు "రామచంద్రరావు వీధి" గా పేరు పెట్టవలసినదిగా కోరుచున్నాను.

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:
అందరు వార్డు మెంబర్లకు, కో-ఆప్షన్ సభ్యులకు మరియు
ఎక్స్-అఫిషియో మెంబర్లకు,
మేయరు గారికి,
డిప్యూటీ మేయరు గారికి,

నకలు:- అందరు సూపరింటెండెంటులకు,
,, అందరు శాఖాధిపతులకు,
,, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ గారికి,
,, అదనపు కమీషనర్ (ప్రాజెక్ట్స్) గారికి,
,, అదనపు కమీషనర్ (జనరల్) గారికి,
,, కమీషనర్ గారి టేబుల్‌నకు,
,, నోటీసు బోర్డునకు.

## విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88(జె) ననుసరించి సప్లిమెంటరీ ఎజెండాలోని అదనపు అంశములు

***

**శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

35/243- విజయవాడ నగర ప్రజలకు అవసరమైన మౌళిక సౌకర్యాల కల్పన ఏర్పాట్ల కొరకు నిర్దేశించబడిన నగరపాలక సంస్థకు చెందిన స్థలాలు, ఆస్తులను ఇతర సంస్థలకు కేటాయించుట, లీజుకిచ్చు చర్యల వలన భవిష్యత్ అవసరాలకు, సదుపాయాల కల్పనకు తీవ్ర ఆటంకములు ఏర్పడుచున్నందున ఇతర సంస్థలకు నగరపాలక సంస్థకు చెందిన స్థలాలు, ఆస్తులను లీజుకు కేటాయించరాదని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి దేవినేని అపర్ణ, 2వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

36/244- 2వ డివిజనులో వున్న మహానాడు రోడ్డు నేషనల్ హైవే నుండి ఆటోనగర్ మీదుగా బల్లెం వారి వీధి వరకు విస్తరించి వుంది. ఈ రోడ్డు 100 అడుగుల రోడ్డుగా సెంట్రల్ డివైడర్, లైటింగు, మొక్కలు మొదలగు హంగులతో నిర్మాణం జరుగుచున్నది. ఈ రోడ్డుకు మహానాడు రోడ్డు అనే పేరునే వుంచవలసినదిగా, దీనిని మార్చవలసిన పనిలేదని అందరూ ఏకగ్రీవంగా ఆమోదించినారు, కాబట్టి అదే పేరు కొనసాగించవలసినదిగా Council ద్వారా ప్రతిపాదించుచున్నాను.

37/245- 2వ డివిజనులోని భారతీనగరు, శ్రీనివాసనగర్ బ్యాంకు కాలనీ యందున్న చిన్న పార్కు సైటులో యోగా చేసుకొనుటకు చిన్న రూము ఏర్పాటు చేయమని అడుగుచున్నారు. కాలనీలో వున్న వృద్ధులు, పెద్దవారు, స్త్రీలు బయటకు వెళ్ళుటకు ఇబ్బంది పడుతున్నారు కాబట్టి, అందుబాటులో జిమ్ గానీ ఏదీ లేనందు వల్ల ఈ హాలు నిర్మించుకొనుటకు అంగీకారము కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ జి.వి.నరసింహారావు, 23వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

38/246- 2015-16 సం.మునకు సంబంధించి ఫిబ్రవరి-2017న జరిగిన జన్మభూమిలో అభయహస్తం స్కాలర్‌షిప్‌లు మంజూరు అయినవని UCD విభాగం వారు తెలిపినారు. ఇప్పటి వరకు అవి పంపిణీ కాలేదు. అంతకు ముందు 2013-14 సం.మునకు సంబంధించి స్కాలర్‌షిప్‌లు మంజూరు అయినవి కానీ ఇంకా పంపిణీ కాలేదు. 2015-16 & 2013-14 సం.ముల స్కాలర్‌షిప్‌లు ఎందుకు పంపిణీ కాలేదో వివరణ తెలుపగలరు. ఇప్పుడు 2016-17 సం.మునకుగాను చంద్రన్న భీమాలో స్కాలర్‌షిప్‌లు ఏ విధంగా పంపిణీ చేయదలచినారో ఎపుడు చేస్తారో తెలియజేయగలరు. చదువుకుంటున్న పిల్లలకు ఆర్థికంగా చేయూతను ఇచ్చే స్కాలర్‌షిప్‌లను త్వరితగతిన అందే విధంగా న్యాయం చేయవలసినదిగా ప్రతిపాదించటమైనది.

**శ్రీమతి అల్లు వెంకట జయలక్ష్మి, 49వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

39/247- 49వ డివిజన్ పాత రాజ రాజేశ్వరీపేటలో అల్లు అప్పల నారాయణ నగర్ మరియు పాత మసీదు దగ్గరలో గల ప్రజలు చెత్తను వేయటానికి డంపర్ బిన్స్ లేక చాలా యిబ్బందులుపడుచున్నారు. కావున, రెండు డంపర్ బిన్స్ ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

40/248- 49వ డివిజన్ పాత రాజ రాజేశ్వరీపేటలో ఎర్ర కట్ట ధనేకుల వెంకటేశ్వర రావు ర్యాంపుపైన గతంలో పైపు లైన్ నిమిత్తం యిళ్లు తొలగించి, వాళ్ళకు JNNURM స్కీమ్ క్రింద జక్కంపూడి నందు యిళ్ళు కేటాయించినారు. కానీ కొంత మంది యిళ్ళు కేటాయించినా ఆ యిళ్ళను స్వాధీనము చేసుకోకుండా మరల తొలగించిన స్థలములలో అక్రమ కట్టడాలు జరుగుచున్నాయి. 49వ డివిజన్‌లో పార్కు లేదు. కావున స్థానికుల కోరిక మేరకు ఈ స్థలాన్ని మెరకచేసి వాకింగ్ ట్రాక్‌గా చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ గుండారపు హరిబాబు, 26వ వార్డు మెంబరు మరియు టి.డి.పి ఫ్లోర్ లీడరు గారి ప్రతిపాదన:</u>**

41/249- దివంగత శ్రీ గుమ్మడి జయరాజు గారు తెలుగు పౌరాణిక నాటకరంగంలో రారాజు. అటు తెలుగు హైందవ పౌరాణిక నాటకరంగం, ఇటు క్రైస్తవ నాటకరంగంలో అగ్రశ్రేణి నటుడిగా నెలకు 35 నుండి 40 నాటకాలు ప్రదర్శించిన చరిత్ర ఆయన సొంతం. ఎన్నో సత్కారాలు, గండపెండేరాలతో బహుముఖ ప్రజ్ఞుడిగా సన్మానించబడిన నటుడు. భారతదేశంలో ఎక్కడా జరుగని రీతిలో శ్రీ గుమ్మడి జయరాజు గారికి విజయవాడ నగరంలో "గజారోహణ" సత్కారము కూడా జరిగినది. అంతటి ఘనకీర్తి కలిగిన నటుడు ది.14-12-2012న స్వర్గస్తులైనారు. ఒక సామాన్య దళిత కుటుంబములో జన్మించి, ఇంతటి ఉన్నత స్థాయి నటుడిగా ఎదిగిన స్వర్గీయ శ్రీ గుమ్మడి జయరాజు గారి చిన్న సైజు విగ్రహాన్ని (Bust size) శ్రీ తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్ర ప్రాంగణములో ఇప్పటికే ఎందరో మహానుభావుల విగ్రహాలున్న ప్రదేశములో ఏర్పాటు చేయడానికి అనుమతినివ్వవలసినదిగా అటు ప్రభుత్వం, ఇటు పలు కళారంగ సంస్థలు విజ్ఞప్తి చేసినవి.

కావున స్వర్గీయ శ్రీ గుమ్మడి జయరాజు గారి చిన్న సైజు (Bust size) విగ్రహాన్ని శ్రీ తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్ర ప్రాంగణములో పెట్టుటకు అనుమతినివ్వవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీ బొండా ఉమామహేశ్వర రావు, ఎం.ఎల్. ఏ., విజయవాడ సెంట్రల్ అసెంబ్లీ నియోజక వర్గము వారి ప్రతిపాదన:</u>**

42/250- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్రంలో క్రీడల అభివృద్ధిలో భాగంగా ప్రతి శాసన సభ నియోజకవర్గ పరిధిలో ఒక క్రీడా వికాస కేంద్రము (KVK) నిర్మించడానికి G.O.Ms.No.20, Dt.02-12-2016 నందు ఉత్తర్వులు యిచ్చియున్నారు. ఈ క్రీడా వికాస కేంద్రము సుమారు 6.00 acers స్థలములో ఏర్పాటు చేయబడును. వాని నిర్మాణములో భాగంగా ఒక గ్రీన్ ఫీల్డ్ స్టేడియం, ప్లే గ్రౌండ్, Indoor Stadium, Shop Rooms, ఇతర క్రీడా Infrastrucutre అభివృద్ధి చేయబడును. ఈ క్రీడా వికాస కేంద్రము నిర్మాణము కొరకు రూ.2.00 కోట్లను కూడా మంజూరు చేయడం జరిగినది. ఈ క్రీడా వికాస కేంద్రముల నిర్మాణము, నిర్వహణ అన్నీ కూడా కృష్ణా జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ (DSDO) వారికి కేటాయించడం జరిగింది.

ఇందుపై విజయవాడ మధ్య నియోజకవర్గ పరిధిలో క్రీడా వికాస కేంద్రములు (KVK) ఏర్పాటు చేయడానికిగాను 58వ డివిజన్ పాత రాజీవ్ నగర్ నందు నగరపాలక సంస్థకు చెందిన రెండు స్థలములు:

1. పాత రాజీవ్ నగర్ కమ్యూనిటీ హాలు వద్ద 1.00 Acer స్థలము,
2. పాత రాజీవ్ నగర్ డాక్టర్స్ కాలనీ వద్ద 1.00 Acer స్థలములు అనువుగా వున్నవి.

ఈ రెండు స్థలములు క్రీడా వికాస కేంద్రములు (KVK) ఏర్పాటు చేయటానికి అనువుగా వున్నాయి.

కావున, నగరపాలక సంస్థకి చెందిన 1. పాత రాజీవ్ నగర్ కమ్యూనిటీ హాలు వద్ద 1.00 Acer స్థలము, 2. పాత రాజీవ్ నగర్ డాక్టర్స్ కాలనీ వద్ద 1.00 Acer స్థలము నందు క్రీడా వికాస కేంద్రము (KVK) ఏర్పాటు చేయుటకు మరియు వాటి నిర్వహణకుగాను కృష్ణా జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ (DSDO) వారికి నిరభ్యంతర ధృవీకరణ (NOC) జారీ చేయుటకుగాను కౌన్సిల్ వారికి ప్రతిపాదించడమైనది.

**శ్రీ కావటి దామోదర రావు, 15వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

43/251- విజయవాడ నగరపాలక సంస్థ ఆధీనములో ఉన్నటువంటి ఇందిరా గాంధీ మున్సిపల్ కాంప్లెక్స్‌కు ప్రక్కన వున్నటువంటి 320 Sq.Feets తో 2 షాపులు కలవు. వాటిలో ఒకటి SC సోదరులకు కేటాయించినట్లుగా తెలియడం జరిగినది. చాలా సంతోషం అదే విధముగా రెండవ షాపు ను ST సోదరులకు కేటాయించవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి గుర్రం కనకదుర్గ, 30వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

44/252- సయ్యద్ అప్పలస్వామి కాలెజి ఎదురుగా కె.టి.రోడ్డు నందు గాంధీజీ స్మారక ఆర్చి నిర్మించుకొనుటకు కాలేజీ యాజమాన్యానికి అనుమతి ఇవ్వవలసినదిగా ప్రతిపాదన.

**శ్రీ ఉమ్మడి వెంకటేశ్వరరావు, 25వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

45/253- గౌ. శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు విజయవాడ నగరపాలక సంస్థ ప్రతి డివిజన్‌లో కొండ - పోరంబోకు ఏరియాలకు రెవెన్యూ సర్వేను చేసి ఇంటి పట్టాలను మార్పు చేయడం జరిగింది. కానీ ఇంటి పట్టా ఇంటి పట్టాదారుని పేరు మీద మార్పు చేసి పట్టాదారుని పేరు మీదే ఇంటి పన్ను విధించే విధంగా చర్యలు తీసుకున్న యెడల లబ్దిదారునికి ఉపయోగకరం మరియు నగరపాలక సంస్థకు ఆదాయం పెరుగుతుంది. కావున, ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి పైడిమాల సుభాషిణి, 41వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

46/254- 41వ డివిజన్ నందు పూర్ణానందంపేట కిరాణా మర్చంట్స్ అసోసియేషన్‌లో సుమారుగా 300 మంది సభ్యులు వున్నారు. వీరందరూ చిరు వ్యాపారస్తులు మరియు పేద, మధ్య తరగతి వారై వున్నారు. వీరు ఏమైనా ఫంక్షన్స్ చేసుకోవడానికి గానీ, వారి అసోసియేషన్ మీటింగ్స్ పెట్టుకోవడానికి గానీ ఏదైనా ఒక స్థలము కార్పోరేషన్ ద్వారా ఇప్పించవలసినదిగా స్థానిక MLA జలీల్‌ఖాన్ గారిని కోరియున్నారు. వారి ప్రతిపాదన మేరకు C.K. రెడ్డి రోడ్డు Central Ware House Godown's సమీపంలో 100 గజముల కార్పోరేషన్ వారి స్థలము కలదు. ఆ స్థలమును ఈ అసోసియేషన్ వారికి ఇప్పించవలసినదిగా ప్రతిపాదించుచున్నాము.

47/255- 41వ డివిజన్ నందు C.K. రెడ్డి రోడ్డును ఆనుకొని వున్న మునిసిపల్ కార్పోరేషన్ ఎలిమెంటరీ స్కూలునకు జనాబ్ జలీల్ ఖాన్ మునిసిపల్ స్కూలుగా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాము. ఈ స్కూలునకు ఎటువంటి పేరు లేదు మరియు MLA గారు ఈ స్కూలు అభివృద్ధికి వారి వంతు సహాయ సహకారాలు అందిస్తామని మాట ఇచ్చినారు. కనుక వారి పేరును ఆ స్కూలుకు పెట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ గండూరి మహేష్, 47వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

48/256- విజయవాడలోని ఏ ఒక్క మీ సేవ కేంద్రములోను ప్రజల ప్రాథమిక హక్కు అయినటువంటి ఓటు కార్డుని తీసుకోవాలంటే ఏ ఒక్క మీ సేవ కూడా పనిచేయడం లేదు. కావున, దయచేసి వాటి అన్నింటిని అందుబాటులోకి తీసుకురావల్సినదిగా కోరుచున్నాను.

49/257- విజయవాడలోని హాకర్సుని గ్రీన్ జోన్, రెడ్ జోన్‌ల వారీగా తేడా తేల్చామని ఎప్పటి నుంచో దాని మీద చర్చ జరుగుతుంది. పోలీసు వారిని అడిగితే మీరు జోన్లుగా విభజించిన తరువాత పనిచేయడం సులువుగా ఉంటుందని అంటున్నారు. అంతే కాకుండా హాకర్సుని కూడా బెదరింపులకు గురిచేసి డబ్బులు వసూలు చేస్తున్నారు. కావున జోన్ల వారీగా విడదీయాల్సిందిగా ప్రతిపాదించుచున్నాను.

50/258- సిమెంటు ఫ్యాక్టరీ వంతెన చాలా పాతపడి వుంది. పడిపోయే విధంగా వుంది. కావున, దానికి ప్యార్లల్‌గా మరొక వంతెనను కట్టడానికి గతంలో తీర్మానాలు జరిగినవి. వాటి అన్నింటినీ పరిశీలించి వంతెన నిర్మాణము చేయవలనదిగా ప్రతిపాదించుచున్నాను.

51/259- దమ్మాలపాటి రామారావు మార్కెట్‌లో కొన్ని షాపులు పడిపోయినవి. కనీసం పడిపోయిన షాపులను పున:నిర్మాణము చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

52/260- జి.యస్. రాజు రోడ్డు నందు బహిరంగ మలమూత్ర విసర్జన ఎక్కువగా జరుగుచున్నది. కావున, ఆ రోడ్డు నందు సిమెంటు ఫ్యాక్టరీ వంతెన ప్రక్కగా నమ్మ టాయిలెట్స్‌ని ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

53/261- ఆంధ్రప్రదేశ్ MA & UD (G) డిపార్టుమెంటు వారి మెమో నెం.835192/G1/2017, తేది.27-11-2017 ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం G.O.Ms.No.151, dt.08-08-2016 ఉత్తర్వులు ననుసరించి నగరపాలక సంస్థ పట్టణ స్థానిక సంస్థలలో పనిచేస్తున్న పబ్లిక్ హెల్త్ అండ్ నాన్-పబ్లిక్ హెల్త్ విభాగాలలో కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ విధానాలలో పనిచేస్తున్న కార్మికుల వేతనాలు సవరించుచూ ఉత్తర్వులు విడుదలచేసి యున్నారు.

విజయవాడ నగరపాలక సంస్థలో కొన్ని విభాగాల కార్మికులకు ఆయా కేటగిరీలుగా వేతనములు G.O.Ms.No.151 ప్రకారం అమలు చేస్తున్నారు. ప్రభుత్వ మెమో నెం.835192/G1/2017, dt.27-11-2017 ప్రకారం నగరపాలక సంస్థలోని పబ్లిక్ హెల్త్ & నాన్-పబ్లిక్ విభాగాలలో పనిచేయుచున్న డ్వాక్రా, CMEY, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ కార్మికులకు కూడా వేతనాలు సవరించి అమలు జరుపవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి కొరికాని అనురాధ, 32వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

54/262- 32వ డివిజనులో వాటర్ పైపు లైన్స్ చాలాచోట్ల లీకులు బాగా ఉండి వాటర్ అంతా పోవుచున్నది. కొండ పై భాగములకు నీరు ఎక్కక చాలా ఇబ్బంది పడుచున్నారు. దాని విషయము పలుమార్లు అధికారులకు తెలియపరచడమైనది. పుష్కరాలకు మిగిలిన పైపులు ఉన్నవి. మార్చుతామని పలుమార్లు అధికారులు చెప్పినారు. ఇంతవరకు వాటిని మార్చలేదు. త్వరితగతిన మార్చవలసినదిగా కోరడమైనది.

**శ్రీమతి దేవినేని అపర్ణ, 2వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

55/263- విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్‌లో ఉన్న నగరపాలక సంస్థ ప్రైమరీ, సెకండరీ, హై స్కూల్సు నందు వాచ్‌మెన్, స్వీపర్సుగా పని చేయుచున్న 110 మంది కంటింజెంట్ వర్కర్సుకు ఐడెంటిటీ కార్డులు ఇచ్చుటకు అనుమతినిస్తూ తగిన చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ గోగుల వెంకట రమణా రావు, డిప్యూటీ మేయరు గారి ప్రతిపాదన:**

56/264- వాంబేకాలని రైల్వేట్రాక్ మీదుగా దేవీనగర్ 8వ రోడ్డు కలుపుతూ Fly-over Bridge వేయాలని ఆమోదించుచూ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను. ఈ ఓవర్ బ్రిడ్జి వలన 5 డివిజన్లు ప్రజలు దాదాపు 1 లక్షా యాభై వేల మంది దేవీనగర్, మధురానగర్ మీదుగా BRTS రోడ్డు వెళ్ళుటకు ట్రాఫిక్ సమస్య తీరుటకు మార్గము ఏర్పడును. ఆ ప్రాంత ప్రజల సౌకర్యార్థం ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ యేదుపాటి రామయ్య, 28వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

57/265- 28వ డివిజన్ పరిధిలోని మహమ్మదీయ కో-ఆపరేటివ్ దర్గా ప్లాట్స్‌లో 60 అడుగుల రోడ్డును మరియు మిగతా రోడ్లను గౌరవ శాసన సభ్యులు జలీల్ ఖాన్ గారి ద్వారా వచ్చిన నిధులతో రబ్బీసు రోడ్లు నిర్మించినారు. కానీ, 60 అడుగుల రోడ్డు మధ్యలో కొంత భాగం AP Housing Board వారి ఆధ్వర్యంలో ఫెన్సింగ్ వేసియున్నారు, మాస్టర్ ప్లాన్ ప్రకారం ఆ రోడ్డుకు వాసవి కళ్యాణమండపం రోడ్డు కలుపవలసి ఉన్నదని సూచిస్తున్నది. కావున, మన కార్పోరేషన్‌వారు సర్వేచేసి తగు చర్యలు తీసుకొని రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

58/266- 28వ డివిజన్ పరిధిలోని 300, 450 SFT కాలనీ నందు స్థానిక ప్రజల మౌళిక వసతులలో భాగంగా బ్లాక్స్ మధ్య ఉన్నటువంటి కామన్ సైట్లలో ప్రజల అవసరార్ధం చిన్నచిన్న ఫంక్షన్లకు, మీటింగులు ఏర్పాటు చేసుకొనుటకు చిన్న కమ్యూనిటీ హాలును ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ బుల్లా విజయకుమార్, 50వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

59/267- 50వ డివిజన్‌లో గల వెలగపూడి లక్ష్మణదత్తు స్కూలు నందు విద్యార్థుల రద్దీ దృష్ట్యా ఉన్న ప్రెమిసెస్ చాలటం లేదు. కావున, మరొక అంతస్తు నిర్మించవలసినదిగా ప్రతిపాదన.

**శ్రీ గుండారపు హరిబాబు, 26వ వార్డు మెంబరు మరియు టి.డి.పి ఫ్లోర్ లీడరు గారి ప్రతిపాదన:**

60/268- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్రంలో క్రీడల అభివృద్ధిలో భాగంగా పశ్చిమ నియోజక వర్గ పరిధిలో జనాబ్ జలీల్ ఖాన్ గారి ఆధ్వర్యంలో ఒక NTR క్రీడా వికాస కేంద్రము (KVK) నిర్మించడానికి G.O.Ms.No.20, dt.02-12-2016 ప్రకారము ప్రతి ఒక నియోజకవర్గములో ఒక క్రీడా వికాస కేంద్రము (KVK) నిర్మించాలని ఉత్తర్వులు యిచ్చియున్నారు. భవానీపురం R.S.No.63, L.P.No.53/89 లో గల Acres 2.90 విస్తీర్ణము గల నగరపాలక సంస్థ స్థలములో జనాబ్ జలీల్ ఖాన్ గారు NTR వికాస కేంద్రం ఏర్పాటు చేయుటకు మరియు వాటి నిర్వహణకుగాను కృష్ణా జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ (DSDO) వారికి నిరభ్యంతర ధృవీకరణ (NOC) జారీ చేయుటకుగాను కౌన్సిల్ వారికి ప్రతిపాదించడమైనది.

**శ్రీ జలీల్ ఖాన్, ఎం.ఎల్. ఏ., విజయవాడ వెస్ట్ అసెంబ్లీ నియోజక వర్గము వారి ప్రతిపాదన:**

61/269- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్రంలో క్రీడల అభివృద్ధిలో భాగంగా పశ్చిమ నియోజకవర్గ పరిధిలో ఎన్.టి.ఆర్. క్రీడా వికాస కేంద్రము (KVK) నిర్మించడానికి G.O.Ms.No.20, Dt.02-12-2016 ప్రకారము ప్రతి నియోజకవర్గంలో ఒక క్రీడా వికాస కేంద్రం (KVK) నిర్మించటానికి ఉత్తర్వులు యిచ్చియున్నారు. భవానీపురంలోని R.S.No.63, L.P. No.53/89లో గల 2.90 ఎకరముల విస్తీర్ణము గల నగరపాలక సంస్థ స్థలములో ఎన్.టి.ఆర్. క్రీడా వికాస కేంద్రము (KVK) ఏర్పాటు చేయుటకు మరియు వాటి నిర్వహణకుగాను కృష్ణా జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ (DSDO) వారికి నిరభ్యంతర ధృవీకరణ (NOC) జారీ చేయుటకుగాను కౌన్సిల్ వారికి ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి గుర్రం కనకదుర్గ, 30వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

62/270- 30వ డివిజన్‌లోని స్వీట్స్ తయారీ కంపెనీ ప్రింటింగ్ ప్రెస్‌లు అలాగే ఆయుర్వేద మందుల తయారీ కంపెనీ కుర్ కురే కంపెనీ, చాక్లెట్స్ పేపర్ తయారీ కంపెనీ పెద్ద పెద్ద కార్ఖాణాలలో తయారుచేస్తూ చుట్టు ప్రక్కల ఉన్న ప్రజలకి ఈ కంపెనీల నుండి వచ్చే కాలుష్యంవల్ల ఊపిరితిత్తులు సంబంధిత వ్యాధులతో ఇబ్బంది పడుచున్నారు. అలాగే చుట్టు ప్రక్కల స్కూల్స్ మరియు ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రానికి వచ్చే పసిపిల్లలకు, గర్భిణీలకు స్కూల్స్‌లో చదివే పిల్లలు ఈ కాలుష్యం వలన తీవ్ర అనారోగ్యానికి గురిఅవుతున్నారని స్థానికులు ఆందోళన చెందుతూ ఈ కంపెనీలను ఇక్కడ నుండి తొలగించవలసినదిగా స్థానిక కార్పోరేటరైన నాకు దరఖాస్తులు అందజేశారు. కావున, ఈ కంపెనీలను ఇక్కడ నుండి తొలగించవలసినదిగా ప్రతిపాదన.

**శ్రీమతి నాగ వెంకట శేషారాణి, 5వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

63/271- మాచవరం డౌన్‌లోని శ్మశాన వాటిక దగ్గర చాలా ప్లేసు వున్నది. ఆ ప్లేసు అంతయు బాగు చేయించటం జరిగినది. ఆ స్థలంలో కర్మల భవనం కట్టుకోవటానికి అనుమతించవలసినదిగా కోరుచున్నాము. కౌన్సిల్ వారు ఓకేచేస్తే అది కట్టుకోవటానికి డోనర్స్ వున్నారు. అది మేము కట్టించుకుంటాము. కావున, ప్రతిపాదించుచున్నాను.

64/272- శ్మశాన వాటికి ప్రక్కన వున్న స్థలములలో నమ్మ టాయిలెట్స్ కావలయునని కోరగా, కమీషనరు గారు కూడా వచ్చి చూచినారు. అక్కడ టాయిలెట్స్ లేకపోవుట వలన ప్రజలకు ఇబ్బందిగా వుంది. కనుక నమ్మ టాయిలెట్స్ కట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ పిన్నంరాజు త్రిమూర్తిరాజు, 46వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

65/273- 46వ డివిజనులో శ్రీనగర్ కాలనీలోని 4వ లైను, 5వ లైను నుండి అంబేద్కర్ కాలని కట్ట రోడ్డునకు వెళ్ళుటకు అక్కడ సుమారు 4 ఇళ్ళ వారు స్థలం ఆక్యుపై చేసుకొని నివాసం వుంటున్నారు. వారిని అక్కడి నుండి తొలగించి వారికి ప్రత్యామ్నాయం చూపించవలసినదిగా మరియు వారిని తొలగించుటవలన శ్రీనగర్ కాలనీ నుండి అంబేద్కర్ కాలనీ కట్ట రోడ్డుకు దారి ఏర్పాటు చేయవచ్చు. అక్కడి ప్రజలకు అన్ని విధాలుగా అనగా ప్రెస్ సెంటర్‌కు వెళ్ళుటకు అటు మధురానగర్ కలుపుటకు ప్రజలందరికీ చాలా ఉపయోగంగా వుంటుంది. కావున, అక్కడ రోడ్లు వేయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

66/274- 46వ డివిజనులో మహిళలకు, యువకులకు ట్రైనింగ్ సెంటర్స్ పెట్టుకొనుటకు మహిళలకు, కుట్టు మిషన్ శిక్షణ నిమిత్తం మరియు డ్వాక్వా మహిళల సమావేశములకు నా డివిజన్ నందు మహిళా శిక్షణా కేంద్రం ఏర్పాటు చేయవలసినదిగా కోరుచున్నాను. శిక్షణా కేంద్రం ఏర్పాటుకు ముత్యాలంపాడు జి.యస్. రాజు రోడ్డు ప్రక్కన ప్రభుత్వ స్థలం కలదు. దానియందు శిక్షణా కేంద్రం ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీ షేక్ ఆసిఫ్, 40వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:</u>**

67/275- విజయవాడ నగరంలో ఆయా రహదార్లు, వీధుల పేర్లు అందరికీ తెలిసే విధంగా నేమ్ బోర్డులను ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

68/276- 40వ డివిజన్ పరిధిలోని నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో కొనసాగుతున్న విద్యా సంస్థల్లో సరైన మరుగుదొడ్లు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కనుక, 40వ డివిజన్ పరిధిలోని అన్ని నగరపాలక సంస్థ విద్యా సంస్థల్లో విద్యార్థుల సంఖ్యమేర సరిపడా మరుగుదొడ్ల నిర్మాణం, పాత వాటిని ఆధునీకరించటం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీమతి బండి నాగేంద్ర పుణ్యశీల, 48వ వార్డు మెంబరు మరియు వై.యస్.ఆర్. సి.పి., ఫ్లోర్ లీడర్ గారి ప్రతిపాదనలు:</u>**

69/277- పుష్కరాల నేపథ్యంలో భవానీపురం కరకట్ట ప్రాంతవాసులను తొలగించిన నేపథ్యంలో అర్హులైన లబ్దిదారులకు నేటికీ న్యాయం జరుగలేదు. సత్వరమే ఇళ్ళు కేటాయించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

70/278- నగర పరిధిలో అభివృద్ధి పనులు నత్తనడకన సాగుతున్నాయి. సత్వరమే ప్రజల సౌకర్యార్థం పనులు పూర్తి చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

71/279- CMEY కార్మికుల (పారిశుద్ధ్యం) జీవనోపాధిపై దెబ్బతీసే 279 G.O.ను అమలు చేయకుండా యిప్పుడు అమలు అవుతున్న విధానంలో ప్రజారోగ్య విభాగం ఆధీనంలోనే కొనసాగించాలని ప్రతిపాదించడమైనది.

72/280- పారిశుధ్యపరంగా తడి చెత్త, పొడి చెత్త విభజించి సేకరించే నేపథ్యంలో సిబ్బందితోపాటు ట్రై సైకిళ్ళు మరియు కావలసిన సామగ్రి పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని ప్రతిపాదించడమైనది.

73/281- విజయవాడ నగరపాలక సంస్థలో నూతన భవన నిర్మాణము ఆపుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తిరిగి పున:ప్రారంభించి పూర్తి చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

74/282- కొన్ని సంవత్సరాల చరిత్ర కల్గిన విజయవాడ నగరపాలక సంస్థ (VMC) తరలింపును వ్యతిరేకిస్తూ తీర్మానించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

75/283- నగర పరిధిలో చంద్రన్నభీమా మరియొకసారి సర్వే చేయించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

76/284- రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న స్ట్రామ్ వాటర్ డ్రైన్ల పనులు నత్తనడకన సాగుతున్నాయి. వాటిని సత్వరమే పూర్తి చేయించవలసినదిగా కోరుచూ ప్రతిపాదించడమైనది.

77/285- విజయవాడ నగరపాలక సంస్థకు జమ అవుతున్న వినోదపు పన్ను సుమారు రూ.10 కోట్లు జి.యస్.టి. వచ్చాక కేంద్రానికి జమ అవుతున్నట్లు తెలిసింది. దీనిని (వినోదపు పన్ను) నగరపాలక సంస్థకు జమ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రతిపాదించడమైనది.

**శ్రీ యేదుపాటి రామయ్య, 28వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

78/286- విజయవాడ (పశ్చిమ) నియోజక వర్గములోని 28వ డివిజన్ పరిధిలోని ఆర్.యస్. నెం.63, యల్.పి. నెం.53/89 నందు గల య. 2-90 సెంట్ల స్థలములో యన్.టి.ఆర్. క్రీడా వికాస కేంద్రం నిర్మించడానికిగాను రాష్ట్ర ప్రభుత్వము వారు జి.ఓ. నెం.20, తేది: 02-12-2016 ద్వారా ఉత్తర్వులు ఇచ్చియున్నారు. అందులకుగాను శాసన సభ్యులు శ్రీ జలీల్ ఖాన్ గారు సుముఖముగా ఉన్నారు. అందులకు అవసరమగు అనుమతులు త్వరితగతిన ఇవ్వవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి షేక్ బీజాన్‌బి, 36వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

79/287- విజయవాడ నగరపాలక సంస్థ కార్పోరేటర్లు, కో-ఆప్టెడ్ మెంబర్లకు ట్యాబ్‌లు గతంలో యిస్తామని కౌన్సిల్‌లో చెప్పటం జరిగింది, యిప్పటికీ యివ్వలేదు. వెంటనే ట్యాబ్‌లు అందరికీ యివ్వవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీ భవకుమార్ బొప్పన, 3వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

80/288- 3వ డివిజన్ నందు గల క్రీస్తురాజపురం ప్రధాన రహదారి ధ్వంసమై 2 సం.ములు గడుస్తుంది. నిత్యం ఈ మార్గంలో రాకపోకలు ఎక్కువగా ఉంటాయి. ప్రజలు తీవ్రంగా ఇబ్బందులుపడుతున్నారు. రాకపోకల సమయంలో యాక్సిడెంట్‌లు అవుతున్నాయి. కావున, వెంటనే ఈ ప్రధాన రహదారిలో సెంటర్ డివైడర్ నిర్మించి, రోడ్డు వేయించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

***

**ది.13-12-2017 బుధవారం ఉదయం గం.10.30 ని.లకు జరుగు సాధారణ సర్వ సభ్య సమావేశములో కమీషనరు గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు**

81/289- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో రోజుకు సుమారు 600 మెట్రిక్ టన్నుల చెత్త ఉత్పత్తి అగుచున్నది. ఈ చెత్తను 59 వార్డుల నందలి గృహముల ద్వారా సేకరించి, ఆటోలు, ట్రై సైకిళ్ళ ద్వారా తీసుకొని ఆ వార్డుల యందు గల డంపర్ బిన్నుల యందు నింపి అవి నిండిన పిదప, డంపర్ ప్లేసర్ వాహనముల ద్వారా ట్రాన్స్‌ఫర్ స్టేషన్‌కు తరలించి, సదరు తరలించిన చెత్తను బిగ్ టిప్పర్ వాహనాల ద్వారా డంపింగ్ యార్డ్‌కు తరలించుట జరుగుచున్నది.

ఈ చెత్త తరలింపు ప్రక్రియ పూర్తిగా వాహనముల ద్వారా జరుగుచున్నది. ఈ ప్రక్రియ 24 గంటలు, 3 షిఫ్ట్‌ల వారీగా జరుగుచున్నది. ఈ వాహనములలో అధిక భాగము కొని చాలాకాలం అయినందున తరచుగా మేజర్ రిపేర్లు వచ్చుచున్నవి. వీటిలో అధికముగా మేజర్ రిపేర్లు అగుచున్నవి. ఆ విధముగా మేజర్ రిపేర్లు అవ్వబడిన వాహనములను తరచుగా రిపేర్ చేసిన యెడల నగరపాలక సంస్థకు అధిక ఖర్చు వలన ఆర్థిక

భారం అగుచున్నది. అందువలన ది.05-10-2016న కమీషనరు గారి ఆదేశాల మేరకు అధికముగా మేజర్ రిపేర్లు అయిన 37 వాహనములను RTO కార్యాలయం వారిచే వాహనములను తనిఖీచేసి రిపోర్టు తీసుకొనవలసినదిగా ఆదేశించియున్నారు.

కమీషనరు గారి ఆదేశాల మేరకు, సదరు వాహనములకు సంబంధించిన వివరములను డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమీషనరు, విజయవాడ వారిని పరిశీలించి నివేదిక సమర్పించవలసినదిగా ది.27-09-2016 గల ఈ కార్యాలయము లేఖ నందు కోరుట జరిగినది. అందుపై సంబంధిత మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ గారు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (Vehicles), VMC వాహనములను ది.23-11-2016న తనిఖీచేసి మేజర్ రిపేర్లు అయినటువంటి వాహనముల యొక్క స్థితిగతులను పరీక్షించియున్నారు. డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమీషనరు, విజయవాడ వారు లేఖ నెం.ఆక్షన్/B1/2016, ది.30-11-2016వ తేది లేఖ యందు ప్రభుత్వం వారి G.O.Ms.No.333, G.A (O.P.II) Dept., dt.31-03-1997 మరియు (సర్క్యులరు మెమో నెం.1190/O.P.II/2004-1, తేది.05-10-2004 ననుసరించి) 15 సం.లు పైబడిన వయస్సు గల వాహనముల యొక్క విలువను వాహనము విలువపై 10% గా నిర్ణయించవలసి వున్నదనీ, అయితే ప్రస్తుతము వాడకంలో లేని వాహనముల యొక్క వయస్సు 5 నుండి 7 సంవత్సరాల కాలము మాత్రమే అయినందున ఒక్కొక్క సంవత్సరమునకు 10% ను వాహనముల విలువపై తరుగుదలగా తీసివేసి అప్‌సెట్ విలువను నిర్ణయించుట జరిగినదని తెలిపినారు. వాహనముల అప్‌సెట్ విలువ జాబితాను జతపర్చటమైనది.

కావున, డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమీషనరు గారు కార్యాలయము వారిచే ఇచ్చిన అప్‌సెట్ విలువ ప్రకారముగా 37 వాహనములను వేలము వేయుటకుగాను మరియు ప్రభుత్వ ఉత్తర్వులు G.O.Ms.No.30, Information Technology & Communication Dept., dt.09-08-2012 ప్రకారము వాహనములను, మెటల్ స్క్రాప్ ట్రేడింగ్ కార్పోరేషన్ లిమిటెడ్ (MSTC, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఎంటర్‌ప్రైజెస్) వారి ద్వారా సదరు వేలము ప్రక్రియ నిర్వహించుటకుగాను కౌన్సిల్ వారి ఆమోదము కోరుచూ వ్రాసిన ఆఫీసు సూచన ఆమోదము కొరకు ఉంచడమైనది.

(Rc.V1-143972/16)

82/290- కౌన్సిలు వారి తీర్మానము నెం.76/152, తేది.09-08-2017 చదవటమైనది.

పైన తెలియజేయబడిన కౌన్సిల్ తీర్మానము అనుసరించి తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రము నిర్వహణ కమిటీని ఏర్పాటు చేయటమైనది (Annexure-II) మరియు తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రము ఆడిటోరియం నిర్వహణ కొరకు రూపొందించబడిన నియమ నిబంధనలను (Bye-laws) సదరు కమిటీలో చర్చించి కౌన్సిల్ వారి ముందు సదరు నియమ నిబంధనలను పరిశీలన మరియు ఆమోదము కొరకు సమర్పించటమైనది (Annexure-I). సదరు ఆడిటోరియం కేటాయించుటకు వసూలు చేయవలసిన టారిఫ్‌ను ఈ క్రింద పట్టికలో చూపటమైనది.

| కేటగిరి | ఒక పూట టారిఫ్ రూ. | ఒక పూటకు శానిటేషన్ ఛార్జీలు రూ. | ఒక పూటకు రిఫండబుల్ డిపాజిట్ రూ. | ఒక రోజు టారిఫ్ రూ. | ఒక రోజుకు శానిటేషన్ ఛార్జీలు రూ. | ఒక రోజుకు రిఫండబుల్ డిపాజిట్ రూ. |
|---|---|---|---|---|---|---|
| సాంస్కృతిక కార్యక్రమములు | 10,000 | 5,000 | 25,000 | 20,000 | 10,000 | 25,000 |
| ప్రభుత్వ కార్యక్రమములు/ సమావేశములు | 30,000 | 10,000 | 50,000 | 50,000 | 12,000 | 50,000 |
| వ్యాపార కార్యక్రమములు | 40,000 | 10,000 | 50,000 | 80,000 | 12,000 | 50,000 |

ఆడిటోరియమ్‌ను కార్యక్రమమునకు కేటాయించు ఒక పూట అనగా ఉదయం 6.00 గం.ల నుండి మధ్యాహ్నం 2.00 గం.ల వరకు లేక మధ్యాహ్నం 3.00 గం.ల నుండి రాత్రి 10.00 గం.ల వరకు.

ఒక రోజు అనగా ఉదయం 6.00 గం.ల నుండి రాత్రి 10.00 గం.ల వరకు అనియూ, ఒక రోజు అంతకుమించి రిజర్వు చేసుకున్న వారికి విరామం లేకుండా వినియోగించుకొనుటకు అవకాశము కలదు.

తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రము ఆడిటోరియమ్‌ను రాజకీయ పార్టీలకు సంబంధించిన ఎటువంటి కార్యక్రమములకు కేటాయించబడదు. ప్రభుత్వ కార్యక్రమములకు, ప్రభుత్వ ప్రచార కార్యక్రమములకు ఆడిటోరియమ్ అవసరమైన యెడల కేటాయించబడిన కార్యక్రమములను రద్దుపరచుట / వాయిదా వేయుటకు కమీషనరు, నగరపాలక సంస్థ, విజయవాడ వారికి అధికారము కలదు. తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రము నిర్వహణ, టారిఫ్, నియమ నిబంధనల విషయములో నిర్ణయము కొరకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవట్మైనది.

(Rc.N1-152541/2014)

83/291- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల నాగార్జున నగర్‌లో గల ఓపెన్ స్పేస్‌లోని ఎల్.పి. నెం.372/78, 47/79 మరియు 154/79లో 576 చ.మీ. స్థలములో వాటర్ ట్యాంకు నిర్మాణము చేయుట ద్వారా శ్రీరామచంద్రనగర్, కనకదుర్గానగర్ కాలనీ, గణేష్‌నగర్ కాలనీ, కరెన్సీనగర్ మరియు కామినేనినగర్ మొదలగు కాలనీలలో గల ఎనిమిది వేల కుటుంబాలకు మంచినీటి సరఫరా చేయుటకు ఉద్దేశించి ప్రస్తుతము సదరు స్థలము పార్కుగా లేఅవుట్‌లో ఉన్నందున ప్రజా ప్రయోజనాల దృష్ట్యా సదరు పార్కు స్థలము నుండి 576 చ.మీ. స్థలము నుండి వాటర్ ట్యాంకు నిర్మాణము చేయుటకుగాను భూ వినియోగ మార్పిడి చేయవలసి ఉన్నది. భూ వినియోగ మార్పిడి చేయుటకుగాను ముందస్తుగా కౌన్సిల్ వారి అనుమతి పొందిన అనంతరము ఎ.పి. సి.ఆర్.డి.ఏ. వారికి పంపవలసి వున్నది.

కావున, నాగార్జునగర్‌లోని 576 చ.మీ. స్థలములో వాటర్ ట్యాంకు నిర్మాణము కొరకు భూ వినియోగ మార్పిడికి ఎ.పి. సి.ఆర్.డి.ఏ. కు పంపనున్న ప్రతిపాదనను కౌన్సిల్ వారి నిర్ణయము కొరకు ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.G2-146298/2017)

84/292- విజయవాడ నగరపాలక సంస్థ నందు JnNURM-BSUP ప్రాజెక్టు క్రింద 28,152 గృహములు G+3 అంతస్తులు నిర్మించుటకు మంజూరు చేయబడినది. స్థల లభ్యతను బట్టి నగరపాలక సంస్థ వారికి చెందిన స్థలముల యందు మరియు జిల్లా కలెక్టర్ గారు, గొల్లపూడి, జక్కంపూడి గ్రామ రైతుల నుండి 60:40 నిష్పత్తిలో స్థలము సేకరించి, ఆపై నగరపాలక సంస్థకు బదలాయించబడిన స్థలములలో 18,176 గృహములు నిర్మాణం చేపట్టుట జరిగినది. అందులో ఇప్పటివరకు 14,176 గృహములను పూర్తిచేసి 13,664 గృహములకు లబ్దిదారులకు కేటాయించడము జరిగినది. 512 గృహములు కోర్టు స్టే నందు కలవు. 864 గృహముల నిర్మాణము వివిధ దశలలో వున్నవి. మిగిలిన 3136 ఇళ్ళ తాలుకా 1280 ఫౌండేషన్ స్థాయి, 1856 గ్రౌండ్, మొదటి మరియు రెండవ అంతస్తు లెవెల్స్‌లో వున్నవి.

ది.01-11-2017న సమీక్షా సమావేశములో గౌరవ మంత్రివర్యులు, మునిసిపల్ పరిపాలన & పట్టణాభివృద్ధి గారు అన్నీ నిలిచిపోయిన మరియు మొదలు పెట్టవలసిన ఇళ్ళను త్వరగా పూర్తిచేసి లబ్దిదారులకు కేటాయించవలసినదిగా ఆదేశించియున్నారు. ఆ విధముగా మొత్తము 3136 ఇళ్ళకు 2016-17 SSRతో గృహముల నిర్మాణమునకు మరియు మౌళిక

సదుపాయాల కల్పన నిమిత్తము రూ.156.095 లక్షలతో అంచనాలు తయారు చేయడమైనది. అంచనా వివరములు మరియు గతములో మంజూరు కాబడిన గృహముల యొక్క వివరములు క్రింద పొందుపరచడమైనది.

| Sl. No. | GO. No. | No. of DUs | | | | Balance DUs | | Estimate for balance works | | Remarks |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | Sanction-ed | Taken up | Comple-ted & Progress | Expendi-ture | No. of DUs | Amount Available in Revised DPR | Housing Rs. in Cr. | Infra Rs. in Cr. | |
| **PHASE-I (Rs.258.74 / 372.90 Cr.)** | | | | | | | | | | |
| 1 | GO. Rt.No.315 Dt.20-12-06 | 15000 | 13760 | 12832 & 96 | 334.63 | | | | | |
| | Revised DPR Memo No. 1126/UBS /14 Dt. 22-02-14 | 13760 | | | | 832 | 38.28 | | | Jakkampudi 640 + RR Peta 192 |
| **PHASE-II (Rs. 190.88 / 90.20 Cr.)** | | | | | | | | | | |
| 2 | GO. Rt.No.152MA Dt.31-01-2008 | 6752 | 832 | 832 | 70.83 | - | 19.37 | 137.26 | 18.835 | Jakkampudi Completed |
| **PHASE-III (Rs. 97.98 / 98.05 Cr.)** | | | | | | | | | | |
| 3 | GO.Rt.No. 1033 MA, Dt. 21-07-2009 | 3200 | 2688 | 768 | 38.52 | 1920 | 59.53 | | | Ajithsingh Nagar 1920 DUs |
| **PHASE-IV (Rs. 97.97 / 36.55 Cr.)** | | | | | | | | | | |
| 4 | GO.Rt.No. 1033 MA, Dt. 21-07-2009 | 3200 | 896 | 512 | 24.32 | 384 | 12.23 | | | Kabela 384 DUs |
| | **Total** | **28152** | **18176** | **15040** | **468.30** | **3136** | **129.41** | **137.260** | **18.835** | **156.095** |

అయితే ఇప్పటికే JnNURM-BSUP స్కీము కాలము ముగిసినందున వివిధ దశలలో వున్న గృహములను పూర్తి చేయుటకు ది.18-04-2016న ప్రభుత్వం వారిని వడ్డీ లేని ఋణము మంజూరు కోరడమైనది. దరిమిలా ప్రభుత్వం వారి ఉత్తర్వుల నెం.221, MA&UD (UBS) Dept., dt.29-08-2016 ద్వారా రూ.100.00 కోట్లు ఋణము హడ్కో వారి యొద్ద నుండి పొందుటకు అనుమతించిన మీదట, సదరు ఆదేశముల ననుసరించి ఋణము పొందు నిమిత్తము కౌన్సిల్ వారికి నివేదించగా, కౌన్సిల్ వారి తీర్మానం నెం.95/444, తేది.25-11-2016న HUDCO వారి నుండి ఋణము పొందుటకు ఆమోదించియున్నారు. మరియు లబ్దిదారుని వాటా క్రింద ప్రభుత్వం వారి నుండి మంజూరు కాబడిన మొత్తము మరియు లబ్దిదారుల నుండి వసూలు చేయబోవు మొత్తము రూ.57.91 కోట్లు (రూ.17.69 + 29.77 + 10.45 కోట్లు) మరియు HUDCO ఋణము రూ.100.00 కోట్లు వెరశి రూ.157.91 కోట్లు అందుబాటులోనికి వచ్చును.

కావున Phase-I, III మరియు IV దశలలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే మంజూరు కాబడి, వివిధ దశలలో నిలిచిపోయిన మరియు ప్రారంభం కాని 3136 ఇళ్ళను పూర్తి చేయు నిమిత్తము, సవరించబడిన అంచనాల మొత్తము రూ.156.095 కోట్లు రూపాయలతో రివైజ్డు పరిపాలన అనుమతి కోరుచూ కమీషనరు గారిచే ప్రభుత్వం వారికి వ్రాయబడిన ముందస్తు చర్యను కౌన్సిల్ వారి ఆమోదం కోరుచూ వ్రాసిన ఆఫీసు వారి సూచన కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది.

(Rc.E12-152693/2015)

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

## విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చట్టములోని సెక్షన్-88 (కె) ననుసరించి కమీషనరు గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు

85/293 - విజయవాడ నగరపాలక సంస్థ ప్రజారోగ్య విభాగంలో పారిశుద్ధ్య నిర్వహణ కొరకు 443 డ్వాక్రా / సి.యం.ఇవై గ్రూపులలో 2984 మంది వర్కర్లు కౌన్సిల్ తీర్మానము నెం.164, dt.15-09-2017 ప్రకారము విధులు నిర్వహించడం జరుగుతున్నది.

ప్రస్తుతము విజయవాడ నగరపాలక సంస్థ యందు 2984 మంది వర్కర్లు మాత్రమే విధులు నిర్వహించుచున్నారు. సదరు వర్కర్లు విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో పారిశుద్ధ్య పనులు (రోడ్లు ఊడ్చుట, మురుగు కాలువలు శుభ్రము చేయుట, ప్రతి యింటి నుండి బుట్టలు ద్వారా చెత్తను సేకరించుట, చెత్తను బిన్నులలో మరియు టిప్పర్లలోకి ఎత్తుట డ్రైన్ల నుండి సిల్టు తీయుట మొదలగు పనులు) చేయుటకుగాను వర్కర్లు గ్రూపులుగా ఏర్పడడమైనది. ప్రస్తుతము విజయవాడ నగరపాలక సంస్థ యందు పారిశుద్ధ్య పనులు 2984 మంది వర్కర్లు 443 గ్రూపులుగా ఏర్పడి కార్పొరేషన్ వారు పొందుపరచిన నియమ నిబంధనలకు లోబడి ఒడంబడిక పత్రమును సమర్పించి పారిశుద్ధ్య పనులు నిర్వహించడం జరుగుచున్నది.

సదరు గ్రూప్ యొక్క ఒప్పంద కాలపరిమితి ది.01-10-2017 నుండి ది.31-12-2017 వరకు కౌన్సిల్ వారి తీర్మానం నెం.164, తేది.15-09-2017 ప్రకారం ది.31-12-2017తో ముగియుచున్నది.

కావున, విజయవాడ నగరపాలక సంస్థ పాత పద్ధతి ద్వారానే అనగా 443 గ్రూపుల వారిచే సృష్టి చేయబడిన 2984 మంది డ్వాక్రా / సి.యం.ఇవై వర్కర్ల ద్వారా మరియొక్క మూడు నెలలు అనగా 01-01-2018 నుండి 31-03-2018 వరకు పారిశుద్ధ్యపు పనులు కొనసాగించుటకును, అందులకు అగు వ్యయము సుమారు రూ.12 కోట్లను మంజూరు చేయవలసినదిగాను మరియు 2017-18 ఆర్థిక సంవత్సరమునకు సాధారణ నిధులలో డ్వాక్రా / సి.యం.ఇవై వర్కర్ల వేతనం క్రింద రూ.42 కోట్లు ప్రొవిజన్ కూడా చూపబడినదనియు, కావున సదరు 12 కోట్ల మొత్తమును వేతనములుగా చెల్లించుటకుగాను కౌన్సిల్ వారి ఆమోదం కొరకు ఉంచటమైనది.

(Rc.F15-113014/2015)

86/294- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని అవుట్ డోర్ ప్రకటనల పన్ను ద్వారా వచ్చు ఆదాయం పొందుటకుగాను ప్రైవేటు సంస్థలకు ప్రకటనల పన్ను వసూలు చేసుకొను హక్కును 2002 సంవత్సరము నుండి టెండర్-కమ్-బహిరంగ వేలము ద్వారా కేటాయించబడుచున్నది.

ప్రభుత్వం వారి ప్రకటనల పన్ను విధానం ఇంకనూ ఆమోదం పొందియుండలేదు. మరియు స్ట్రీట్ ఫర్నిచర్ (విజయవాడ నగరమునకు ప్రకటనలపై మాస్టర్ ప్లాను రూపొందించుట) టెండర్ల ప్రక్రియ మొదలగుటకు కొంత సమయము పట్టును.

కౌన్సిల్ వారి తీర్మానము నెం.93/329, ది.23-09-2016 నందు ది.01-04-2016 నుండి ది.30-09-2016 వరకు నెలకు రూ.92,40,750/-లు చొప్పున మొత్తము రూ.5,54,44,500/-లకు M/s. ప్రకాష్ ఆర్ట్స్ కు కాంట్రాక్టు హొడిగించడమైనది. మరియు సదరు టెండరు కాల వ్యవధి ముగిసినది. నగరములోని ప్రకటనల పన్నుపై సర్కిల్ వారీగా కొత్త టెండర్లు ది.01-11-2016న ఆహ్వానించడమైనది. కానీ ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం సదరు టెండరు బాక్సును తెరిచియుండలేదు.

కావున అప్‌సెట్ వాల్యూ ప్రకారం M/s. ప్రకాష్ ఆర్ట్స్ కాంట్రాక్టు కాల పరిమితి ది.01-10-2016 నుండి ది.30-09-2017 వరకు రూ.12,30,86,790/-లు మరియు ది.01-10-2017 నుండి ది.31-03-2018 వరకు (6 నెలల కాలమునకు) రూ.12,30,86,790/- / 2 = రూ.6,15,43,395/-లపై 11% పెంపుదల చేయుచూ రూ.6,83,13,168/-లు మొత్తం (రూ.12,30,86,790/- + రూ.6,83,13,168/-) = రూ.19,13,99,958/-లు చెల్లించు పద్ధతిపై కాంట్రాక్టు హొడిగింపుపై ఆఫీసు వారు తీసుకున్న నిర్ణయమును ఆమోదించవలసినదిగా కోరుతూ కౌన్సిల్ వారి ముందు వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.G1-163030/10)

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

**ది.13-12-2017 బుధవారము ఉదయము గం.10.30 ని.లకు జరిగిన**
**విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశపు తీర్మానములు**

**సభ్యుల హాజరు**

1. శ్రీ కోనేరు శ్రీధర్,
   మేయరు మరియు సభాధ్యక్షులు.
2. శ్రీ గోగుల వెంకట రమణా రావు,
   డిప్యూటీ మేయరు.
3. శ్రీమతి పిన్నమనేని శివరంజని.
4. శ్రీమతి దేవినేని అపర్ణ
5. శ్రీ బొప్పన భవకుమార్
6. శ్రీమతి దాసరి మల్లేశ్వరి
7. శ్రీమతి కంచర్ల నాగ వెంకట శేషారాణి
8. శ్రీమతి దోమకొండ జ్యోతి
9. శ్రీ మహమ్మద్ నజీర్ హుస్సేన్
10. శ్రీమతి వీరంకి కృష్ణ కుమారి
11. శ్రీమతి కొత్త రమాదేవి
12. శ్రీ చెన్నుపాటి గాంధీ
13. శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్
14. శ్రీ కావటి దామోదర రావు
15. శ్రీ మద్దా శివ శంకర్
16. శ్రీమతి చోడిశెట్టి సుజాత
17. శ్రీమతి పాల ఝాన్సీలక్ష్మి
18. శ్రీమతి కోసూరు శైలజ
19. శ్రీ గొరిపర్తి వెంకట నరసింహారావు
20. శ్రీ ఉమ్మడి వెంకటేశ్వర రావు.
21. శ్రీ గుండారపు హరిబాబు
22. శ్రీ యేదుపాటి రామయ్య
23. శ్రీమతి బట్టిపాటి సంధ్యా రాణి
24. శ్రీమతి గుర్రం కనకదుర్గ
25. శ్రీమతి నాగోతి నాగమణి
26. శ్రీమతి కొరికాని అనురాధ
27. శ్రీ వెణుతురుమిల్లి హరనాధ స్వామి
28. శ్రీమతి సుకాషి సరిత
29. శ్రీమతి టిప్పరమల్లి జమలపూర్ణమ్మ
30. శ్రీమతి షేక్ బీ జాన్‌బి
31. శ్రీమతి గాదె ఆదిలక్ష్మి
32. శ్రీ కొణపర్తి వెంకటేశ్వర రావు
33. శ్రీ ఉత్తమ్‌చంద్ భండారీ
34. శ్రీ షేక్ ఆసిఫ్
35. శ్రీమతి పైడిమాల సుభాషిణి
36. శ్రీ ముప్పా వెంకటేశ్వర రావు
37. శ్రీమతి కొండపల్లి అనసూయ
38. శ్రీ కాకు మల్లిఖార్జున యాదవ్
39. శ్రీ ఆత్కూరి రవికుమార్
40. శ్రీ పిన్నంరాజు త్రిమూర్తి రాజు
41. శ్రీ గండూరి మహేష్
42. శ్రీమతి బండి నాగేంద్ర పుణ్యశీల
43. శ్రీమతి అల్లు వెంకట జయలక్ష్మి
44. శ్రీ బుల్లా విజయ కుమార్
45. శ్రీమతి కోటిబోయిన దుర్గా భవాని
46. శ్రీమతి ఎరుబోతు శ్రావణి
47. శ్రీమతి మహ్మద్ కరీమున్నీసా
48. శ్రీమతి పిరియా జగదాంబ
49. శ్రీమతి బుగత ఉమామహేశ్వరి
50. శ్రీ నందెపు జగదీష్
51. శ్రీమతి పైడి తులసి
52. శ్రీమతి అవుతు శ్రీ శైలజ

కో- ఆప్టెడ్ సభ్యులు :

1. శ్రీ సిద్దెం నాగేంద్ర రెడ్డి
2. శ్రీ మహ్మద్ ఫతావుల్లా
3. శ్రీమతి కొక్కిలిగడ్డ దేవమణి
4. శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి
5. శ్రీ కోలపల్లి గణేష్

ఎక్స్-అఫిషియో సభ్యులు :

1. శ్రీ బొడ్డు నాగేశ్వరరావు, MLC.

సభకు గౌరవ మేయరు శ్రీ కోనేరు శ్రీధర్ గారు అధ్యక్షత వహించినారు.

| | |
|---|---|
| 1/209 | ధృవీకరించడమైనది. |
| 2/210 | ప్రశ్నలు - జవాబులు. |
| 3/211 | వాయిదా వేయడమైనది. |

| | |
|---|---|
| 4/212 | ఆమోదించడమైనది.<br>పై తీర్మానమునకు శ్రీమతి బండి నాగేంద్ర పుణ్యశీల, వై.యస్.ఆర్.సి.పి. ఫ్లోర్ లీడర్ గారు ఈ క్రింది విధముగా తమ "డీసెంట్ నోట్" ను యిచ్చియున్నారు.<br>"పటమటలోని ఆర్.ఆర్. గార్డెన్స్‌లో సర్వే నెం.163/3ఎ, డోర్ నెం.59A-21/7-14/1లోని మొత్తము 323.15 చ.మీ. లేక 388.88 చ.గ. ల స్థలమును ఇండస్ట్రియల్ వినియోగము నుండి నివాస ఉపయోగమునకు భూ వినియోగ మార్పిడి కొరకు కౌన్సిల్ వారి తీర్మానమునకు వారి అసమ్మతిని డీసెంట్ నోటు ద్వారా తెలియపరచినారు." |
| 5/213 | ఈ ప్రతిపాదనను ఆమోదిస్తూ, నగరపాలక సంస్థ కరెంటు పోల్స్ షిఫ్టింగ్ కొరకు చెల్లించు ఛార్జీలను, సదరు స్థలము విలువకు సమానముగా తగ్గించుకొనవలసినదిగా విద్యుత్ శాఖ వారిని కోరుతూ తీర్మానించడమైనది.<br>పై అంశమునందు శ్రీమతి బండి నాగేంద్ర పుణ్యశీల, వై.యస్.ఆర్.సి.పి. ఫ్లోర్ లీడర్ గారు ఈ క్రింది విధముగా తమ "డిసెంట్ నోట్" ను యిచ్చియున్నారు.<br>"నగరపాలక సంస్థ ఆర్ధిక పరిస్థితి దృష్ట్యా A.P. Transco వారి నుండి మార్కెట్ రేటు వసూలు చేయాల్సిందిగా లేదా Sub-Station shift చేయుటకుగాను కావలసిన స్థలమునకు N.H. అధారిటీస్ వారి నుండి స్థలం ఖరీదు చెల్లించే విధముగా తగిన చర్యలు తీసుకోవల్సిందిగా సదరు ఆమోద తీర్మానమును వ్యతిరేకించడమైనది." |
| 6/214 | ఆమోదించడమైనది. |
| 7/215 | వాయిదా వేయడమైనది. |
| 8/216 మరియు 9/217 | సదరు అంశమును ఆమోదిస్తూ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడమైనది. |
| 10/218 మరియు 35/243 | విజయవాడ నగరపాలక సంస్థ ప్రస్తుతము ఎక్కడా కూడా పి.పి.పి. పద్ధతి ద్వారా ఇచ్చుట లేదు. కావున, సదరు ప్రతిపాదనలకు తీర్మానము అవసరము లేదు. |
| 11/219 | ఆమోదించడమైనది. |
| 12/220 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 13/221 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |

| | |
|---|---|
| 14/222 | అన్ని మతములకు సంబంధించిన నగరపాలక సంస్థకు చెందిన స్మశానవాటిక స్థలములలో సమాధులను నిర్మించరాదని ప్రతిపాదనను ఆమోదించడమైనది. |
| 15/223 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 16/224 | ఆమోదించడమైనది. |
| 17/225 | రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉన్నందున ప్రతిపాదన అవసరము లేదని తెలియచేయడమైనది. |
| 18/226 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 19/227 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 20/228 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 21/229 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 22/230 | ఆమోదించడమైనది. |
| 23/231 | ఆమోదించడమైనది. |
| 24/232 | ఆమోదించడమైనది. |
| 25/233 | ఆమోదించడమైనది. |
| 26/234 | ఆమోదించడమైనది. |
| 27/235 | ఆమోదించడమైనది. |
| 28/236 | ఆమోదించడమైనది. |
| 29/237 | ఆమోదించడమైనది. |
| 30/238 | ఆమోదించడమైనది. |
| 31/239 | ఆమోదించడమైనది. |
| 32/240 | ఆమోదించడమైనది. |
| 33/241 | ఆమోదించడమైనది. |
| 34/242 | ఆమోదించడమైనది. |
| 36/244 | ఆమోదించడమైనది. |
| 37/245 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 38/246 | ఆఫీసు వారు తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరడమైనది. |
| 39/247 | ఆమోదించడమైనది. |
| 40/248 | ఆఫీసు వారు తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరడమైనది. |
| 41/249 | ఆమోదించడమైనది. |
| 42/250 | ఆమోదించడమైనది. |

| | |
|---|---|
| 43/251 | దామాషా ప్రకారము యస్.సి., యస్.టి.,లకు కేటాయించబడునని తెలియచేయడమైనది. |
| 44/252 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 45/253 | ఆఫీసు వారు తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరడమైనది. |
| 46/254 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 47/255 | ఆమోదించడమైనది. |
| 48/256 | జాయింట్ కలెక్టరు గారిని కోరుతూ ఆమోదించడమైనది. |
| 49/257 | ఆఫీసు వారు తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరడమైనది. |
| 50/258 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 51/259 | ఆఫీసు వారు తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరడమైనది. |
| 52/260 | ఆమోదించడమైనది. |
| 53/261 | రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉన్నందున ప్రతిపాదన అవసరము లేదని తెలియచేయడమైనది. |
| 54/262 | ఆఫీసు వారు తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరడమైనది. |
| 55/263 | ఆమోదించడమైనది. |
| 56/264 | సదరు అంశమును ఆమోదిస్తూ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడమైనది. |
| 57/265 | ఆమోదిస్తూ ఆఫీసు వారిని తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరడమైనది. |
| 58/266 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 59/267 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 60/268 | ఆమోదించడమైనది. |
| 61/269 | ఆమోదించడమైనది. |
| 62/270 | నిబంధనల ప్రకారము తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరడమైనది. |
| 63/271 | ఆమోదించడమైనది. |
| 64/272 | ఆమోదించడమైనది. |
| 65/273 | ఆమోదించడమైనది. |
| 66/274 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 67/275 | ఆమోదించడమైనది. |

| | |
|---|---|
| 68/276 | ఆఫీసు వారు తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరడమైనది. |
| 69/277 | ఆఫీసు వారు తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరడమైనది. |
| 70/278 మరియు 76/284 | సత్వరంగా సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరడమైనది. |
| 71/279 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 72/280 | ఆఫీసు వారు తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరడమైనది. |
| 73/281 | సదరు అంశము రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉన్నందున ప్రతిపాదన అవసరము లేదని తెలియచేయడమైనది. |
| 74/282 | సదరు అంశము రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉన్నందున ప్రతిపాదన అవసరము లేదని తెలియచేయడమైనది. |
| 75/283 | రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించడమైనది. |
| 77/285 | కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతూ తీర్మానించటమైనది. |
| 78/286 | ఆమోదించడమైనది. |
| 79/287 | ఆమోదించడమైనది. |
| 80/288 | టెండరు దశలో ఉన్నందున ప్రతిపాదన అవసరము లేదని తెలియచేయడమైనది. |
| 81/289 | ఆమోదించడమైనది. |
| 82/290 | ఆమోదించడమైనది. |
| 83/291 | ఆమోదించడమైనది. |
| 84/292 | ఆమోదించడమైనది.<br>పై తీర్మానమునకు నిరసన వ్యక్తంచేస్తూ శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, సి.పి.ఐ.(ఎం.) సభ్యురాలు సభ నుండి వాకౌట్ చేసినారు. |
| 85/293 | ఆమోదించడమైనది. |
| 86/294 | ఆమోదించడమైనది. |

**గౌరవ మేయర్ గారి ప్రకటనతో సాయంత్రం గం.5.55 ని.లకు సమావేశము ముగిసినది.**

సం./- కోనేరు శ్రీధర్,
మేయరు మరియు సభాధ్యక్షులు,
విజయవాడ నగరపాలక సంస్థ.

// నకలు //

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

**తీర్మానము నెంబరు: 6/214వ అంశమునకు అనుబంధము:**

## 1 - ఆర్థిక, ఆడిట్ ప్రత్యేక కమిటి

| *వరుస నెం.* | *పేరు* |
|---|---|
| 1 | శ్రీ పిన్నంరాజు త్రిమూర్తి రాజు |
| 2 | శ్రీమతి కొరికాని అనురాధ |
| 3 | శ్రీ జాస్తి సాంబశివ రావు |
| 4 | శ్రీ పల్లెం రవికుమార్ |
| 5 | శ్రీమతి టిప్పరమల్లి జమలపూర్ణమ్మ |
| 6 | శ్రీ వెణుతురుమిల్లి హరనాధ స్వామి |
| 7 | శ్రీ ముప్పా వెంకటేశ్వర రావు |
| 8 | శ్రీమతి పిరియా జగదాంబ |
| 9 | శ్రీమతి కొత్త రమాదేవి |
| | శ్రీ  సిద్దెం నాగేంద్ర రెడ్డి, ప్రత్యేక ఆహ్వానితులు |

## 2 - సమగ్ర నగరాభివృద్ధి ప్రత్యేక కమిటి

| *వరుస నెం.* | *పేరు* |
|---|---|
| 1 | శ్రీమతి కంచర్ల నాగ వెంకట శేషారాణి |
| 2 | శ్రీ ఉమ్మడి వెంకటేశ్వర రావు (చంటి) |
| 3 | శ్రీమతి దోమకొండ జ్యోతి |
| 4 | శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్ |
| 5 | శ్రీ మద్దా శివశంకర్ |
| 6 | శ్రీమతి అల్లు వెంకట జయలక్ష్మి |
| 7 | శ్రీమతి సుకాశి సరిత |
| 8 | శ్రీమతి బండి నాగేంద్ర పుణ్యశీల |
| 9 | శ్రీమతి బుగత ఉమామహేశ్వరి |
| | శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి, ప్రత్యేక ఆహ్వానితులు. |

## 3 - మంచినీటి సరఫరా, భూ గర్భ మురుగునీటి పారుదల ప్రత్యేక కమిటి

| వరుస నెం. | పేరు |
|---|---|
| 1 | శ్రీమతి వీరమాచనేని లలిత |
| 2 | శ్రీ గొరిపర్తి వెంకట నరసింహా రావు |
| 3 | శ్రీమతి దేవినేని అపర్ణ |
| 4 | శ్రీమతి కోసూరు శైలజ |
| 5 | శ్రీ కొణపర్తి వెంకటేశ్వర రావు |
| 6 | శ్రీమతి అల్లు వెంకట జయలక్ష్మి |
| 7 | శ్రీ బొప్పన భవ కుమార్ |
| 8 | శ్రీమతి మహమ్మద్ కరీమున్నీసా |
| 9 | శ్రీమతి కోటిబోయిన దుర్గా భావాని |
| | శ్రీ కోలపల్లి గణేష్, ప్రత్యేక ఆహ్వానితులు. |

## 4 - మురికివాడల అభివృద్ధి ప్రత్యేక కమిటి

| వరుస నెం. | పేరు |
|---|---|
| 1 | శ్రీమతి పైడిమాల సుభాషిణి |
| 2 | శ్రీ నందెపు జగదీష్ |
| 3 | శ్రీమతి పైడి తులసి |
| 4 | శ్రీమతి షేక్ సహేరా బాను |
| 5 | శ్రీమతి పిన్నమనేని శివరంజని |
| 6 | శ్రీ కావటి దామోదర రావు |
| 7 | శ్రీ బుల్లా విజయకుమార్ |
| 8 | శ్రీ గొరిపర్తి వెంకట నరసింహా రావు |
| | శ్రీమతి కొక్కిలిగడ్డ దేవమణి, ప్రత్యేక ఆహ్వానితులు. |

## 5 - పారిశుద్ధ్య ఆరోగ్య ప్రత్యేక కమిటి

| వరుస నెం. | పేరు |
|---|---|
| 1 | శ్రీ గండూరి మహేష్ |
| 2 | శ్రీమతి షేక్ సహేరా బాను |
| 3 | శ్రీమతి కొత్త రమాదేవి |
| 4 | శ్రీమతి పిన్నమనేని శివరంజని |
| 5 | శ్రీమతి అవుతు శ్రీశైలజ |
| 6 | శ్రీమతి కొరికాని అనురాధ |
| 7 | శ్రీమతి బుగత ఉమామహేశ్వరి |
| 8 | శ్రీ యేదుపాటి రామయ్య |
| | శ్రీ మహమ్మద్ ఫతావుల్లా, ప్రత్యేక ఆహ్వానితులు. |

## 6 - క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటి

| వరుస నెం. | పేరు |
|---|---|
| 1 | శ్రీ చెన్నుపాటి గాంధి |
| 2 | శ్రీ గుండారపు హరిబాబు |
| 3 | శ్రీమతి బట్టిపాటి సంధ్యా రాణి |
| 4 | శ్రీ యేదుపాటి రామయ్య |
| 5 | శ్రీ సెల్లిబండ్ల బాలస్వామి |
| 6 | శ్రీ పిన్నంరాజు త్రిమూర్తి రాజు |
| 7 | శ్రీ మద్దా శివశంకర్ |
| 8 | శ్రీ ఆత్కూరి రవికుమార్ |
| | శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి, ప్రత్యేక ఆహ్వానితులు. |

## 7 - విద్య, సాంస్కృతిక వ్యవహారాల ప్రత్యేక కమిటి

| వరుస నెం. | పేరు |
|---|---|
| 1 | శ్రీ మహమ్మద్ నజీర్ హుస్సేన్ |
| 2 | శ్రీమతి గుర్రం కనక దుర్గ |
| 3 | శ్రీమతి కోటిబోయిన దుర్గా భవాని |
| 4 | శ్రీ ఉత్తమ్ చంద్ భండారి |
| 5 | శ్రీ షేక్ హాబీబుల్లా |
| 6 | శ్రీ ముప్పా వెంకటేశ్వర రావు |
| 7 | శ్రీమతి చోడిశెట్టి సుజాత |
| 8 | శ్రీమతి వీరంకి కృష్ణ కుమారి |
| | శ్రీ కోలపల్లి గణేష్, ప్రత్యేక ఆహ్వానితులు. |

## 8 - రోడ్లు, డ్రైన్లు, వంతెనలు,ఫ్లై-ఓవర్లు, భవనాలు ప్రత్యేక కమిటి

| వరుస నెం. | పేరు |
|---|---|
| 1 | శ్రీమతి దాసరి మల్లేశ్వరి |
| 2 | శ్రీ కాకు మల్లిఖార్జున యాదవ్ |
| 3 | శ్రీమతి కొండపల్లి అనసూయ |
| 4 | శ్రీమతి గుర్రం కనకదుర్గ |
| 5 | శ్రీ షేక్ ఆసిఫ్ |
| 6 | శ్రీమతి పాల ఝాన్సీలక్ష్మి |
| 7 | శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్ |
| 8 | శ్రీమతి వీరమాచనేని లలిత |
| | శ్రీ మహమ్మద్ ఫతావుల్లా, ప్రత్యేక ఆహ్వానితులు. |

## 9 - ప్రజా ఫిర్యాదుల ప్రత్యేక కమిటి

| వరుస నెం. | పేరు |
|---|---|
| 1 | శ్రీమతి నాగోతి నాగమణి |
| 2 | శ్రీ ఆత్మూరి రవికుమార్ |
| 3 | శ్రీ గుండారపు హరిబాబు |
| 4 | శ్రీ చందన సురేష్ |
| 5 | శ్రీమతి దేవినేని అపర్ణ |
| 6 | శ్రీమతి గాదె ఆదిలక్ష్మి |
| 7 | శ్రీ నందెపు జగదీష్ |
| 8 | శ్రీ జాస్తి సాంబశివ రావు |
| | శ్రీ సిద్దెం నాగేంద్ర రెడ్డి, ప్రత్యేక ఆహ్వానితులు. |

## 10 - లైటింగ్, పార్కుల ప్రత్యేక కమిటి

| వరుస నెం. | పేరు |
|---|---|
| 1 | శ్రీ వెణుతురుమిల్లి హరనాధ స్వామి |
| 2 | శ్రీమతి ఎరుబోతు శ్రావణి |
| 3 | శ్రీమతి పిరియా జగదాంబ |
| 4 | శ్రీమతి షేక్ బీజాన్ బి |
| 5 | శ్రీమతి కంచర్ల నాగ వెంకట శేషారాణి |
| 6 | శ్రీమతి సుకాశి సరిత |
| 7 | శ్రీ చెన్నుపాటి గాంధి |
| 8 | శ్రీ మహమ్మద్ నజీర్ హుస్సేన్ |
| | శ్రీమతి కొక్కిలిగడ్డ దేవమణి, ప్రత్యేక ఆహ్వానితులు. |

# 11 - మహిళాభ్యుదయ ప్రత్యేక కమిటి

| వరుస నెం. | పేరు |
|---|---|
| 1 | శ్రీమతి వీరంకి కృష్ణకుమారి |
| 2 | శ్రీ కాకు మల్లిఖార్జున యాదవ్ |
| 3 | శ్రీమతి పైడి తులసి |
| 4 | శ్రీమతి బండి నాగేంద్ర పుణ్యశీల |
| 5 | శ్రీమతి దోమకొండ జ్యోతి |
| 6 | శ్రీ నెల్లిబండ్ల బాలస్వామి |
| 7 | శ్రీ ఉత్తమ్ చంద్ భండారి |
| 8 | శ్రీమతి నాగోతి నాగమణి |
| | శ్రీ సిద్దెం నాగేంద్ర రెడ్డి, ప్రత్యేక ఆహ్వానితులు. |